VISALAANDHRA Phone 6376

ఉదయం

Regd. No. H. 203

విశాలాంధ్ర

సంపుటి 17, సంచిక 23 | విజయవాడ 4—5—1967 గురువారం | 6 పేజీలు 12 పై.

702577

విశాలాంధ్ర చందా వివరాలు

దిన పత్రిక 12 పైసలు; ఆదివారం సంచిక 15 పైసలు

	ఏజెంటు ద్వారా		పోస్టు ద్వారా
నెలకు	రు. 3-75	...	రు. 4-25
3 నెలలకు	రు. 11-25	...	రు. 12-75
6 నెలలకు	రు. 22-00	...	రు. 25-50
సంవత్సరానికి	రు. 44-00	...	రు. 51-00

హైద్రాబాద్‌లో రెండు ఇండ్లపై పోలీసుల దాడి

మందుగుండు సామాగ్రి స్వాధీనం

హైద్రాబాద్, మే 3

హైద్రాబాద్‌లో బార్మినార్ సమీపంలో రెండు ఇండ్లపై నగర పోలీసులు గత రాత్రి దాడిచేసి రెండు రివాల్వర్లు, ఒక తుపాకీ, కొంత మందుగుండు సామాగ్రి పట్టుకొన్నారు.

వియత్నాంలో అమెరికా యుద్ధ నేరాలపై విచారణ ప్రారంభం

స్టాక్‌హోంలో ప్రపంచ ప్రసిద్ధ బ్రిటిష్ తత్వవేత్త బెర్ట్రాండ్ రస్సెల్ యేర్పరచిన ట్రిబ్యునల్ చే

అమెరికా మరింత మారణహోమానికి సిద్ధపడుతున్నదని హెచ్చరిక

స్టాక్‌హోమ్, మే 2

బ్రిటిష్ తత్వవేత్త బెర్ట్రాండ్ రస్సెల్ ఏర్పాటుచేసిన వియత్నాం యుద్ధనేరాల ట్రిబ్యునల్ యీ రోజు నుండి యిక్కడ పని ప్రారంభించింది.

ట్రిబ్యునల్ పనికి బెర్ట్రాండ్ రస్సెల్ ప్రారంభోత్సవం జరుపుతూ, "నికృష్టమైన అమెరికా సైనిక యంత్రాంగం" వియత్నాంలో ఎనలేని నేరాలు చేస్తున్నదని విమర్శించారు.

95 ఏండ్ల వృద్ధ తత్వవేత్త ట్రిబ్యునల్ సమావేశానికి ఆనారోగ్యంవల్ల హాజరుకాలేక పోయారు.

ప్రారంభోపన్యాసాన్ని పేపరు రికార్డుచేసి పంపించారు.

"అమెరికా ప్రభుత్వ అహంకారపూరిత పాశవిక తత్వానికి మానవ ప్రపంచం గురి అవుతున్నదని" ఆయన అన్నారు.

ఆయన యింకా యిలా అన్నారు:

"అమెరికాలో పెత్తనం చేస్తున్న నికృష్ట సైనిక యంత్రాంగం, యింకా పెద్దఎత్తున వినాశ కార్యక్రమానికి సన్నద్ధమవుతున్నది.

దక్షిణ వియత్నాంలోని తమ సైన్యాలు పొందుతున్న పరాజయాలవల్ల అవమానం పాలవుతూ, క్రోధం, కక్ష, సిగ్గుఅనేశంతో, మానవ హారణహోమానికి సన్నద్ధమవుతున్నది. తన లక్ష్యం గురించి గొప్పలు చెప్పుకొంటున్నది. యథార్థానికి వియత్నాంలో అమెరికా లక్ష్యం దుర్మార్గమైనది.

"రస్సెల్ ప్రసంగం నిన్న పరిశీలకులు, అమెరికాపై ఆయన చేసిన ఎడతెగని తీవ్రతకు ఆశ్చర్యం చెందారు. స్వీడన్ పోలీసులు జోక్యం చేసుకొని ట్రిబ్యునల్ పని జరగకుండా ఆటంకాలు కల్పిస్తారేమోనని అనుమానాలను పరిశీలకులు వ్యక్తంచేస్తున్నారని" రాయిటర్ విలేకరి వ్రాస్తున్నారు.

రస్సెల్ ప్రసంగంలో యింకా యిలా అన్నారు:

"అమెరికా దళాలు నిర్లోపకమయినవి. వియత్నంలో అమెరికా సాటిలేనన్ని పాశవిక నేరాలు, ప్రతిరోజు చేస్తున్నట్లు ట్రిబ్యునల్ ముందు కావలసినంత సమాచారం. సాక్ష్యాధారాలు వున్నాయి.

క్షణ క్షణానికి, వియత్నాం ప్రజలపై పాశవిక హత్యాకాండ తీవ్రతరం చేయబడుతోంది. యథార్థాన్ని బయటపెట్టేందుకుమేము పరిశోధన జరుపుతూ నేరనిర్ధారణకు సమాచారాన్ని పదిలపర్చుతాం.

ప్రజా ప్రతిఘటన సృష్టికి అత్మైత న్యాయాన్ని రేకెత్తిస్తాం. ఇదే మా లక్ష్యం. మా నిజాయితీకి, ప్రతిష్టకి, గౌరవానికిది అగ్నిపరీక్ష.

నేపాం బాంబుల మాదిరిగా అమెరికా అబద్ధాల బాంబుల్ని ప్రయోగిస్తున్నది.

"పారిస్‌లో ట్రిబ్యునల్ విచారణ జరగకుండా ఫ్రెంచి ప్రభుత్వం ఆటంకపర్చి, తన నిజస్వరూపాన్ని బహిరంగ మొనర్చుకొన్నది. చెన్నెముకలేని పిరికి ప్రభుత్వంగా, ఫ్రెంచి ప్రభుత్వం ప్రపంచ ప్రజలముందు ప్రత్యక్షమయ్యింది."

"ట్రిబ్యునల్‌పని తిరుగులేని విధంగానూ, సమగ్రంగానూ వుంటుందని" ట్రిబ్యునల్ బలం దానిపైననే ఆధారపడి వుంటుందని రస్సెల్ స్పష్టం చేశారు.

బోలెండ్‌లో హిట్లర్ పాసిస్టు మూకల అత్యాచారాలను ఖండించిన వారు అదే దృష్టితో వియత్నాంలో అమెరికా అత్యాచారాలను ఖండించాలని కోరారు.

యూరప్‌లో హిట్లర్ ఏమి చేశాడో? అదే పనిని అమెరికా వియత్నాంలో చేస్తున్నదని అన్నారు.

మద్రాసు ఆదర్శం

ధాన్య సేకరణ పూర్తి

తిరుచునాపల్లి, మే 2

మద్రాసు రాష్ట్రంలో డి ఎమ్. కె ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుంచి ఇంతవరకు 4,10,000 టన్నుల ఆహార ధాన్యాన్ని రాష్ట్రప్రభుత్వం సేకరించినదని రాష్ట్ర ఆహార మంత్రి శ్రీ పతయ్ జగన్ నేడిక్కడ జిల్లా వ్యాజ్య మండలి సమావేశంలో ప్రసంగిస్తూ వెల్లడించారు.

మొత్తం 50 లక్షల టన్నుల ఆహార ధాన్యాన్ని సేకరించాలని మద్రాసు ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకొన్నదని ఆయన వివరించారు.

కేరళలో గడ్డు పరిస్థితి

బియ్యం నిల్వలు ఖాళీ

తిరువనంతపురం, మే 2

కేరళలో బియ్యం పరిస్థితి చాలా గడ్డుగా వున్నదని ఆహారవర్గాలవారు వెల్లడిస్తున్నారు.

రాష్ట్రప్రభుత్వంవద్ద నిల్వలు లేకపోవటం వల్ల క్విలన్, త్రిచూర్, కోజికోడ్, కన్నూర్ జిల్లాలోని కొన్ని ప్రాంతాలలో 16 వారంలో ప్రజలకు ప్రభుత్వం రేషను సరఫరాచేయలేకపోయింది.

ఆంధ్ర నుంచి బియ్యం సరఫరాను త్వరితం చేయించడానికి కేరళ రాష్ట్ర సివిల్ సప్లయిస్ కమిషనర్ హుటాహుటిన హైదరాబాద్ వెళ్ళారు.

అభివృద్ధి కార్యక్రమాలకు సోవియట్ సాయం కోరండి

కాంగ్రెసేతర ప్రభుత్వాలకు శ్రీ డాంగే సలహా

బెగుసరాయ్, మే 3

వివిధ రాష్ట్రాలలోని అభివృద్ధి పనులకు అవసరమైన యంత్రాల జాబితాలను ఆయా రాష్ట్రాలలోనిఐక్యసంఘటన మంత్రి వర్గాల్లోవున్న కమ్యూనిస్టు మంత్రులు తయారుచేసి, వాటిని సప్లయి చేయవలసిందిగా సోవియట్ యూనియన్‌ను కోరాలని భారత కమ్యూనిస్టుపార్టీ అధ్యక్షులుశ్రీ ఎస్ ఎ. డాంగే సూచించారు.

సోవియట్ యూనియన్ భారతదేశానికి నిజమైన మిత్రదేశమనీ, అందుచేత అ యంత్రాలను సోవియట్ యూనియన్ తప్పని సరిగా సంపుతుందని తాను విశ్వసిస్తున్నానని అన్నారు.

నిన్న ఇక్కడ జరిగిన బహిరంగ సభలో ప్రసంగిస్తూ శ్రీ డాంగే పైవివరణ చేశారు.

మాజీ సంస్థానాధీశులకు ఇప్పుడు ఇస్తున్న ప్రైవీ పర్సులను నిలుపుచేసి, ఆ డబ్బును అభివృద్ధి కార్యక్రమాలకు వినియోగించాలని కూడా ఆయన సూచించారు.

రాష్ట్ర సమాచారశాఖ పునర్వ్యవస్థీకరణ

రాష్ట్ర మంత్రివర్గ చర్చలు

హైద్రాబాద్, మే 2

సమాచార, ప్రజాసంబంధాల శాఖను పునర్వ్యవస్థీకరించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సంకల్పించింది. ప్రజలలో లౌకిక దృక్పథాన్ని తదితర విధానాలను పెంపొందించాలన్న దృష్టితో యిలా చేస్తున్నట్లు ప్రభుత్వ ప్రతినిధి ఒకరు నేడిక్కడ చెప్పారు.

ఈ శాఖ సామర్థ్యాన్ని పెంపొందించడానికి దీనిని శక్తివంతమైన, ఉపయోగకరమైన శాఖగా తయారు చేయాలని ప్రభుత్వం సంకల్పించిందని ఆయన చెప్పారు.

ఈ సాయంత్రం యిక్కడ సమావేశమైన రాష్ట్ర మంత్రి వర్గం యీ ప్రతిపాదనను సుదీర్ఘంగా చర్చించింది.

నాటుపొగాకుకు అతి తక్కువ ధర

చిలకలూరిపేట, మే 2

చిలకలూరిపేట ఐ ఎల్.టి.డి. కంపెనీవారు రైతుల నాటుపొగాకుకు తక్కువ ధరలు వేయటంలో ఇక్కడి రైతులు తీవ్రంగా ఆందోళన చెంది, తమ సరుకును అమ్మటానికి నిరాకరించి, తమకు జరుగుతున్న అన్యాయాన్ని ముఖ్య మంత్రికి, రాష్ట్రవ్యవసాయమంత్రికి తెలియజేశారు.

ఆసలే ఐ.ఎల్.టి.డి. కంపెనీ పాసింగ్ నెలలోజులు ఆలస్యంగా ప్రారంభమైంది.

నేడు ఐ.ఎల్.టి.డి. కంపెనీ ప్లాట్‌ఫారమ్‌మీదకు వెయ్యివెక్కలదాకా వచ్చాయి, బతే కంపెనీవారు గత సంకల్పవరంగన్నా నాటుపొగాకు రేటు రు. 100 లు తక్కువగా వేశారు. దానితో రైతులు తీవ్ర ఆశాభంగం పొంది సరుకును అమ్మటానికి నిరాకరించి, అక్కడికక్కడే సమావేశమయ్యారు. తమకు జరుగుతున్న అన్యాయాన్ని రాష్ట్ర ముఖ్య మంత్రికి, రాష్ట్ర వ్యవసాయ మంత్రికి, జిల్లా అధికారులకు తెలియజేశారు.

భారత — బల్గేరియాలమధ్య

శాస్త్ర - సాంకేతిక సహకార ఒప్పందం

ఢిల్లీలో సంతకాలు: భారత ప్రధానికి బల్గేరియా ఆహ్వానం

న్యూఢిల్లీ, మే 3

బల్గేరియా ప్రజా రిపబ్లిక్ కూ, భారతదేశానికీ మధ్య శాస్త్ర, సాంకేతిక వ్యవహారాల్లో పరస్పర సహకారానికోసం ఉద్దేశించిన ఒక ఒప్పందం మీద నిన్న యిక్కడ సంతకాలు జరిగాయి.

ఈ ఒప్పందాన్ని అనుసరించి రెండు దేశాల మధ్య విజ్ఞాన శాస్త్రవేత్తలనూ, వివిధ రంగాలలో పరిశోధనలు చేసే నిపుణులనూ పరస్పరం మార్చిడి చేసుకోవడం జరుగుతుంది.

భారతదేశం తరఫున శాస్త్ర సాంకేతిక వ్యవహారాల పరిశ్రమలకు సంబంధించిన పరిశోధనల సంస్థ డైరెక్టర్ జనరల్ డాక్టర్ ఆత్మారామ్, బల్గేరియా వాణిజ్యశాఖ ప్రథమ డిప్యూటీ మంత్రి ఓగినాన్ తిహోమిరోవ్ యీ ఒప్పందం మీద సంతకాలు చేశారు.

ప్రధానికి బల్గేరియా ప్రభుత్వ ఆహ్వానం

న్యూఢిల్లీ, మే 3

బల్గేరియా ప్రభుత్వం భారత ప్రధాని శ్రీమతి గాంధీకి, ఉపప్రధాని శ్రీ మొరార్జీ దేశాయ్‌కి సావకాశం చూచుకొని తమ దేశాన్ని సందర్శించవలసిందిగా ఆహ్వానించింది.

బల్గేరియా ఉపప్రధాని ఢిల్లీలో యీ ఆహ్వానాన్ని అందజేశారు.

ప్రధాని ఈ ఆహ్వానాన్ని ఆమోదించారు

బెంగాల్ కాంగ్రెసు సంఘం రద్దుకై కార్యకర్తలడిమాండ్

కలకత్తా, మే 2

బెంగాల్ ప్రజల ఆశలను, ఆకాంక్షలను పూర్తిగా వమ్ము చేసిన పశ్చిమ బెంగాల్ ప్రదేశ్ కాంగ్రెసు సంఘాన్ని రద్దు చేయాలని ఉత్తర కలకత్తాలో నిన్న జరిగిన కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో తీర్మానించారు. చాలామంది కాంగ్రెసు కార్యకర్తలు ఈ సమావేశానికి హాజరయ్యారు.

పశ్చిమ బెంగాల్ కాంగ్రెసు నాయకులు పూర్తిగా స్వార్థపరులని ఆ తీర్మానంలో విమర్శించారు. కాంగ్రెసులో బొంగ సభ్యత్వాన్ని రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు.

బొంబాయిలో సూనెబాంక్ ఫౌండేషన్ నిన్న వి. వి. నాయక్ ప్రారంభోత్సవం చేశారు.

ఐరాస గోష్ఠికి శ్రీకృష్ణమీనన్

ఐరాస, మే 2

ఐరాస ఆధ్వర్యంలో జూలై 15 నుంచి 28 వరకు టాంజానియా రాజధాని దారుస్సలాంలో "ఆఫ్రికాలో వర్ణవివక్షతపై సదస్సు" అన్న అంశంపై జరుగుతున్న గోష్ఠికి భారత రక్షణ మంత్రి శ్రీ కృష్ణమీనన్‌ను, శ్రీమతి విజయ లక్ష్మి పండిట్‌ను ఆహ్వానించాడు.

ఫ్రెంచి రచయిత జీన్‌పాల్ సార్త్రే, అమెరికన్ నీగ్రో నాయకులు స్టోక్లీ కార్మైకేల్, మార్టిన్ లూథర్ కింగ్‌లు కూడా ఈ గోష్ఠిలో పాల్గొంటారు.

అధ్యక్షుడు జాన్‌సన్ వియత్నాంలో యుద్ధానికి అమెరికా ప్రజలను అంగీకరించేయడానికి జాన్‌సన్ చేస్తున్న ప్రయత్నం.యుద్ధంవల్ల మరింతగా పరిణమించింది.

పులిట్జర్ అవార్డు బహూకరణలో మోసం

హనోయ్ వాస్తవ ఘటనలు రిపోర్టు చేసినందుకు శాలిస్‌బరీకి నిరాకరణ

న్యూయార్క్, మే 2

తమ యుద్ధోన్మాద విధానాలను, యుద్ధోన్మాదులు బలపరచుకోవాలనే దృష్టితో అమెరికా అధ్యక్షుడు జాన్‌సన్ వియత్నాంలో యుద్ధాన్ని బలవంతపరిచినదిగా అమెరికా పత్రికలపై ఒత్తిడి తీసుకురావడానికి ఒక సాధనంగా సుప్రసిద్ధ పాత్రికేయులను ప్రతి సంవత్సరం యిచ్చే పులిట్జర్ అవార్డును, వినియోగించుకోడానికి ప్రయత్నించారు.

న్యూయార్క్ టైమ్సు హనోయ్ నుండి రిపోర్టులు హరిసన్ శాలిస్‌బరీకి యీ సంవత్సరం పులిట్జర్ అవార్డు యివ్వబడుతుందని ఆశించారు. కాని ఇండోనేషియా నుండి క్రిషియన్ సైన్సు మానిటర్‌కి జాన్ హ్యూజెస్ పంపిన రిపోర్టుకి ఆ అవార్డు అభించింది. అవార్డు స్థానంలో పులిట్జర్ బహుమతి నెయిరుబు లాయిడ్‌స్వాట్‌కి చెందిన జోవెస్ పులిట్జర్ పై అన్యాయాన్ని బయట పెట్టాడు. ప్రచురణ కర్తలకు, సంపాదకులకు ప్రాతినిధ్యం వహించేవారు హాజరైనారు.

కనీస వేతనసంఘ ప్రస్తావనకి మే 16వ తేదీనాడు అన్ని ట్రేడ్ యూనియన్లు, స్థానిక పరిపాలనా నిర్వాహకులు, పంచాయతీలు తమ తమ సమావేశాలను విజయవాడలోని వేతన సంఘ ఎస్.ఆఫీషియో కార్యదర్శి, జిల్లా లేబరు ఇన్‌స్పెక్టరును సంప్రదించి సమావేశం తీర్మానించింది.

కనీస వేతన నిర్ణయంలో మినిస్టీరియల్ ఉద్యోగులను కూడా చేర్చవలసిందిగా జరిగిన సభ్యులు శ్రీ సి. ఎ. కె. రావు చేసిన ప్రతిపాదనను సమావేశం అంగీకరించింది.

తమ విపేడిక సంఘానికి సరో రెండు మాసాలు వ్యవధి యివ్వవలసిందిగా వేతన సంఘం ప్రభుత్వాన్ని కోరింది.

మే 15, 16 తేదీలలో రాజమండ్రి, ఇతర ప్రదేశాలలోను, మే 23, 25 లలో తిరుపతి, చిత్తూరుజిల్లాలోని పరికొన్ని ప్రాంతాలను సందర్శించడానికి నిర్ణయించుకుంది.

స్థానిక పరిపాలన శాఖోద్యోగుల వేతనసంఘ సమావేశం

హైదరాబాదు, మే 2

స్థానిక పరిపాలనా నిర్వహణలోని ఉద్యోగుల కనీస వేతనసంఘ సమావేశం గత వారంలో ఆంధ్రప్రదేశ్ పరిశుభ్రత ఛీఫ్ యిన్‌స్పెక్టరు కార్యాలయంలో జరిగింది.

కనీస వేతనసంఘ ప్రస్తావనకి మే 16వ తేదీనాడు అన్ని ట్రేడ్ యూనియన్లు, స్థానిక పరిపాలనా నిర్వాహకులు, పంచాయతీలు తమ తమ సమావేశాలను విజయవాడలోని వేతన సంఘ ఎస్.ఆఫీషియో కార్యదర్శి, జిల్లా లేబరు ఇన్‌స్పెక్టరును సంప్రదించి కోరుతూ సమావేశం తీర్మానించింది.

కనీస వేతన నిర్ణయంలో మినిస్టీరియల్ ఉద్యోగులను కూడా చేర్చవలసిందిగా జరిగిన సభ్యులు శ్రీ సి. ఎ. కె. రావు చేసిన ప్రతిపాదనను సమావేశం అంగీకరించింది.

తమ విపేడిక సంఘానికి సరో రెండు మాసాలు వ్యవధి యివ్వవలసిందిగా వేతన సంఘం ప్రభుత్వాన్ని కోరింది.

మే 15, 16 తేదీలలో రాజమండ్రి, ఇతర ప్రదేశాలలోను, మే 23, 25 లలో తిరుపతి, చిత్తూరుజిల్లాలోని పరికొన్ని ప్రాంతాలను సందర్శించడానికి నిర్ణయించుకుంది.

బ్రిటన్ నౌకలద్వారా ఉత్తర వియత్నాంకు సరకుల రవాణా

అమెరికా ప్రతినిధులసభా సభ్యుని చిందులు

వాషింగ్టన్, మే 2

ఉత్తర వియత్నాంకు వస్తువులు సరఫరా చేస్తున్న బ్రిటిష్ నౌకలపైదాడులు తీసుకోవాలంటూ అమెరికా పార్లమెంటు సభ్యుడొకడు నేడు చిందులు వేశాడు. గత మూడు మాసాలలో కనీసం మూడు బ్రిటిష్ నౌకలు ముఖ్యమైన సరకులను ఉత్తర వియత్నాంకు చేరవేశాయని అన్నాడు.

అమెరికా ప్రతినిధుల సభలో చార్లెస్ వాంబర్‌లెస్ ప్రసంగిస్తూ వియత్నాంలో పోరాడుతున్న అమెరికా సైనికులను హతం చెయ్యడానికి సరఫరా చేయబడుతున్న యీ సామగ్రి సరఫరాను అపివేయడానికి యేవో కొన్నిమార్గాలు కనుగొనాలని అన్నాడు.

1967 మొదట మూడుమాసాలలో ఉత్తర వియత్నాం రేవులకు చేరిన 14 పశ్చిమ దేశాల నౌకలలో 12 బ్రిటిష్ నౌకలని అన్నారు.

ఇండియన్ మెడిసిన్ శాఖలో తొలగింపు ఆపదలకు విజ్ఞప్తి

హైదరాబాదు, మే 2

ఇండియన్ మెడిసిన్ శాఖ ఉద్యోగులను రిక్రూటు చెయ్యడానికి తలపెట్టినందుకు అఖిలభారత టిబ్బి కాన్ఫరెన్సు ఆంధ్రశాఖ విచారం వ్యక్తం చేసింది. వెంటనే రిక్రూటుమెంటు పథకాన్ని ఆపుచేయవలసిందిగా గత ఆదివారం జరిగిన అత్యవసర సమావేశంలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. సమావేశానికి టిబ్బికాన్ఫరెన్సు అధ్యక్షుడు హకీం మహమ్మద్ బహాదుర్‌ఖాన్ అధ్యక్షత వహించారు.

జూన్ 10, 11 తేదీలలో ప్రదేశ్ మోటార్ ట్రాన్స్‌పోర్టు వర్కర్స్ ఫెడరేషన్ మహాసభ

ఆహ్వాన సంఘం యేర్పాటు

విజయవాడ మే 2

ఆంధ్రప్రదేశ్ మోటారు ట్రాన్స్‌పోర్టు వర్కర్స్ ఫెడరేషన్ మహాసభను విజయవాడలో జరపడానికి సన్నాహాలు చేసే నిమిత్తం విజయవాడ మోటారు కార్మిక ప్రతినిధులు శ్రీ టి. అప్పారావు అధ్యక్షతను యీ రోజు సమావేశమయినారు. ఈ సమావేశానికి ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ జోశ్యభట్ల హాజరైనారు.

ఈ సమావేశంలో యీ దిగువ వారితో ఆహ్వాన సంఘం ఏర్పరిచారు.

అధ్యక్షులు: టి. అప్పారావు, ప్ర. కార్యదర్శి: ఈశ్వరుగంటి వీరాస్వామి; కార్యదర్శులు: వెల్లంకి సుబ్బారావు, ఉపాధ్యక్షులు: నిట్టా నాగేశ్వరావు, కోశాధికారి: పి. ఆంజనేయులు.

ఈ మహాసభను జూన్ 10, 11 తేదీలలో విజయవాడలో జరపడానికి తీర్మానించారు.

ఆంధ్రప్రదేశ్ స్టేట్‌రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షులు శ్రీ మద్దూం మొహియుద్దీన్‌ను మహాసభను ప్రారంభోత్సవం జరుపుటకు, మహాసభకు అధ్యక్షత వహించవలసిందిగా ఆంధ్రప్రదేశ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. సత్యనారాయణరెడ్డిగారిని ఆహ్వానిస్తూనూ తీర్మానించారు.

మహాసభకు సన్నాహాలు వెంటనే ప్రారంభించడానికి తోడ్పడే నిమిత్తం, మోటారు కార్మికులు, సానుభూతి పరులు వీలైనంత విరాళాలు యిచ్చి సహాయపడాలని యీ సమావేశం విజ్ఞప్తిచేసింది.

అలీయావర్ జంగ్‌కు రాయబారి పదవి?

న్యూఢిల్లీ, మే 2

అలీఘర్ నిశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ అలీయావర్ జంగ్‌కు బ్రిటన్‌లో రాయబార పదవి యిచ్చే విషయమై కేంద్ర ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది. ఒక పెద్ద రాష్ట్రానికి గవర్నర్‌గా నియమించే విషయమైనూ ఆలోచనలో వున్నది.

లండన్‌లో భారత రాయబారి పదవికి శ్రీమతి విజయలక్ష్మి పండిట్ అంగీకరిస్తే అలీయావర్ జంగ్‌కు మహారాష్ట్ర గవర్నర్‌గా నియమిస్తారనుకుంటున్నారు.

ప్రజాకళా సంఘం ఉపాధ్యక్షులుగా అమెరికాలోని భారత రాయబారి శ్రీ బి. కె. నెహ్రూ, ప్రముఖ ఆర్థికవేత్త శ్రీ గాడ్గిల్, ఢిల్లీ మాజీ వైస్ ఛాన్సలర్ సి.డి. దేశ్‌ముఖ్‌లలో ఎవరో ఒకరిని ఇందిరా గాంధి నియమించవచ్చునని తెలుస్తోంది.

"ప్రజాస్వామ్య రక్షణకు, సోషలిస్టు వ్యవస్థాపనకు ఉద్యమించండి"

పాట్నా మే దినోత్సవ సభలో ప్రజలకు శ్రీ డాంగే ఉద్బోధ

పాట్నా, మే 2

"దేశంలో ప్రజాస్వామ్య రక్షణకు, సోషలిజం స్థాపనకు ప్రజలందరూ ఐక్య పోరాటానికి సర్వసన్నద్ధం కావాలని" స్థానిక గాంధీ మైదానంలో మే దినోత్సవ సందర్భంగా నిన్న జరిగిన బహిరంగ సభలో భారత కమ్యూనిస్టుపార్టీ చైర్మన్ శ్రీ ఎస్. ఎ. డాంగే విజ్ఞప్తి చేశారు.

గత సార్వత్రిక ఎన్నికలలో ప్రజలు నిర్వహించిన పాత్ర అత్యంత నిర్ణాయకమైనదిగాను, చైతన్య వంతంగాను వుందనీ అందువల్లనే ఎనిమిది రాష్ట్రాల్లో కాంగ్రెసేతర ప్రభుత్వాలు నెలకొన్నాయనీ, చెప్పారు. "కేంద్రంలో కాంగ్రెసు ప్రభుత్వాన్ని కూలద్రోయడానికి" ప్రజలు ఉద్యమాన్ని ప్రారంభించవలసిన తరుణం ఆసన్నమైందని అన్నారు.

కేంద్రంలో కాంగ్రెసు ప్రభుత్వాన్ని కూలద్రోస్తే కాని, దేశంలో ప్రజాస్వామిక విప్లవం పరిపూర్తి కాదనీ, ఎనిమిది రాష్ట్రాలలోని కాంగ్రెసేతర ప్రభుత్వాలు అభివృద్ధికర సంస్కరణలను అమలు జరపలేవనీ, ప్రజలకు భద్రత చేకూర్చలేవనీ అన్నారు.

ఎనిమిది రాష్ట్రాల్లో కాంగ్రెసేతర ప్రభుత్వాలను నెలకొల్పడంతో, ఢిల్లీలోని కేంద్ర ప్రభుత్వాన్ని ఉత్తరం వైపుకుంపి దుష్టుడ్ముష్టుడం ప్రారంభంకావడం, ఆ తరువాత జరిగిందనీ, దక్షిణాన మరీ కేరళ, మద్రాసులు మార్గ దర్శకత్వం వహిస్తున్నాయనీ అన్నారు.

దేశాన్ని ఆహార సంక్షోభంలోనికి విభజించినందుకు కేంద్రాన్ని విమర్శిస్తూ, కాంగ్రెసేతర ప్రభుత్వాలకు ఆహార ధాన్యాలను కేటాయించడంలోను, ఆర్థిక సహాయం చేయడంలోను వ్యతిరేక వైఖరిని అవలంబిస్తున్నందుకు తూర్పారబట్టారు.

ప్రజలు, ప్రత్యేకించి విద్యార్థులు, యువకులు కరువు ప్రాంతాలను సందర్శించి అక్కడ ప్రభుత్వం చేస్తున్న కరువుసహాయ కృషిలో సహాయ పడవలసిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు. కాంగ్రెసేతర ప్రభుత్వం విజయవంతంగాను, క్రియాశీలంగాను పరిపాలనను నిర్వహించడంలో తోడ్పడడానికి శ్రామిక ప్రజలు సిద్ధార్థులు, యువకుల మధ్య ఐక్యతను కాపాడి మరింత పటిష్ఠవంతం చెయ్యాలని కోరారు.

విదేశీ బెలిబిజన్ పార్టీలను తరుపు ప్రాంతాల్లోని కరువుబాధితులైన ప్రజల చిత్రాలు తీయనివ్వబడినవనీ, వాటిని విదేశాల్లో ప్రచురించనివ్వబడినవనీ చెప్పారు.

లాభాలకోసం ప్రజల బాధలను వినియోగించుకోనివ్వబడినవని అన్నారు.

భారతదేశం ప్రజల గౌరవ ప్రతిష్ఠలను కాపాడాలి. విదేశాల సహాయం కోసం వాటిని బజారులో అమ్మకానికి పెట్టారు. వ్రస్తుత

(మిగతా 5 వ పేజీలో)

హనోయ్‌కి రష్యానుండి మధ్యరకం మిస్సైలీలు

వాషింగ్టన్, మే 2

అమెరికా యుద్ధ విస్తరణ చర్యలవల్ల ఉత్తర వియత్నాంకు సోవియట్ యూనియన్ మధ్యరకం అమరితన మిస్సైలీలతో సహా వందలకొలది అమరితన అయుధాలను పెద్ద ఎత్తున సప్లయి చేయటానికి నిర్ణయించుకున్నదని లాస్ ఏంజెల్స్ టైమ్సు నిన్న వ్రాసింది.

సోవియట్ సప్లయిచేసే మిస్సైలీలు అమెరికన్ పోరాట మిస్సైలీలతో పోల్చదగినవని ఆ పత్రిక వ్రాసింది.

2 వేల మైళ్ళదూరాన్నున్న లక్ష్యాన్ని ఈ మిస్సైలీలతో కొట్టవచ్చునని పేర్కొన్నది.

సముద్రంలోపుంయా ఉత్తర వియత్నాం తీరప్రాంతాలమీద అగ్నివర్షం కురిస్తున్న అమెరికా సప్తమ నౌకాదళానికి తెలిసిన ఓడలపై దెబ్బతీయటానికి, ఈ మిస్సైలీలు బాగా ఉపయోగిస్తాయని వ్రాసింది. వీటి పరిధంగా వియత్నాం పాలాలయినాయి.

ఉత్తర వియత్నాం భూభాగంమీద మధ్యరకం మిస్సైలీ స్థావరాలను గనుక సోవియట్ నెలకొల్పటమే జరిగితే సప్తమ నౌకాదళానికి చెందిన ఓడలపై దెబ్బతీయడానికి హనోయ్‌కి అవకాశం చిక్కినట్లు అవుతుంది. దక్షిణ వియత్నాం, థాయిలాండ్‌లోని అమెరికా సైనిక వైమానిక స్థావరాలమీద ఉత్తర వియత్నాం దాడిచేయటానికి అవకాశం ఏర్పడుతుంది. అయితే ఈ స్థావరాలు నెలకొల్పటానికి, చాలా మంది సోవియట్ నిపుణులు ఉత్తర వియత్నాంలో ఉండవలసి వస్తుంది.

తూర్పు గోదావరిజిల్లా వ్యవసాయ కార్మిక సంఘ 6 వ మహాసభలు

మే నెల 5, 6 తేదీలలో జగ్గన్నపేటలో

6-5-67 రాత్రి 9 గంటలకు బహిరంగ సభ

ఉపన్యాసకులు:

శ్రీ కోండ్రు సుబ్బారావు
శ్రీ తురుమెళ్ళ గోవిందయ్య
శ్రీ గుజ్జల యల్లమందారెడ్డి
శ్రీ గజ్జల మల్లారెడ్డి
శ్రీ పెదపాటి వెంకట్రావు
శ్రీ ఇ దేవదాసం

సభానంతరం సాంస్కృతిక ప్రదర్శనలు ఉంటాయి

ఆహ్వాన సంఘం

విశాలాంధ్ర

రాష్ట్రపతి ఎన్నిక

మే 6 వ తేదీన జరిగే రాష్ట్రపతి ఎన్నికకు అత్యంత ప్రాముఖ్యత వుంది కాంగ్రెసుపార్టీ అభ్యర్థి జకీర్‌హుస్సేన్‌కు, ప్రతిపక్షాలన్నిటి అభ్యర్థి కోకా సుబ్బారావుకు మధ్య తీవ్రపోటీ జరుగబోతున్నది.

జకీర్ హుస్సేన్ జాతీయ స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్న ప్రముఖులు. ఉపరాష్ట్రపతిగా వ్యవహరించిన పెద్ద

కోకా సుబ్బారావు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయాధిపతిగా పనిచేసిన ప్రముఖులు. ప్రజాస్వామ్యవాదిగా ప్రఖ్యాతి పొందిన మేధావి

కాని ప్రస్తుతం జరుగుతున్న రాష్ట్రపతి ఎన్నికను కేవలం ఇద్దరు ప్రముఖ వ్యక్తులమధ్య పోటీగా భావించడానికి వీల్లేదు

ఇరవై సంవత్సరాలుగా కేంద్రంలోనూ రాష్ట్రాలలోనూ కాంగ్రెసు పార్టీయే ఏక ఛత్రాధిపత్యం వహించుతూ వచ్చింది. నాల్గవ జనరల్ ఎన్నికల్లోనే అధిక ధరలకు, అవినీతికి పేరుమోసిన కాంగ్రెసుపార్టీ ఘోర పరాజయం పొందింది మొత్తం భారతదేశ జనాభాలో మెజారిటీ ప్రజలు నివసించే ప్రాంతాలలో మెజారిటీని కోల్పోయింది ఎనిమిది రాష్ట్రాలలో కాంగ్రెసేతర మంత్రివర్గాలు ఏర్పడ్డాయి మొట్ట మొదటిసారి కాంగ్రెసు పార్టీ గుత్తాధికారం బ్రద్దలయింది.

కాని కాంగ్రెసు నాయకమ్మన్యులు ఎన్నికల్లో ప్రజలిచ్చిన తీర్పును ఆమోదించగల హుందాతనం ప్రదర్శించలేక పోయారు. రాజస్థాన్‌లో దొడ్డిదారిని కాంగ్రెస్ మంత్రివర్గాన్ని గద్దె ఎక్కించేందుకు పడిన తాపత్రయమే అందుకు ప్రత్యక్ష నిదర్శనం.

పార్లమెంటు లోక్‌సభ స్పీకరు పదవికి ఎన్నిక సందర్భంలో ప్రతిపక్షాలు ఏకగ్రీవంగా అభ్యర్థిని సూచించితే, కాంగ్రెసుపార్టీ ఆమోదించుతుందనే ప్రతిపాదనను ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీయే ముందు చేసింది కాని తీరా ప్రతిపక్షాలన్నీ కలసి శ్రీ తెన్నేటి విశ్వనాథంగారిని ఎంచుకుంటే వాగ్దానభంగం చేసింది డిప్యూటీ స్పీకర్ ఎన్నిక విషయంలో కూడ ఇదే రకపు తంతు జరిగింది ఏదో విధంగా తమపార్టీ అభ్యర్థులనే పై రెండు పదవులకు కాంగ్రెసునాయకత్వంనెగ్గించుకున్నది.

ఈ సంఘటనలు యాదృచ్ఛికమైనవికావు కాంగ్రెసు నాయకమ్మన్యులు ఏదో విధంగా కీలక పదవు లన్నిటిలోనూ తమ పార్టీ వారే పుండితీరాలనే మూర్ఖపు పట్టుదలను ప్రదర్శించుతున్నారు. ఎన్నికల్లో తేటతెల్లమైన ప్రజాభిప్రాయాన్ని ఖాతరుచేయ నిరాకరించుతున్నారు

ప్రజాస్వామ్య పక్షాలన్నిటితోడ్పాటుతో భారతదేశ భవిష్యత్తును రూపొందించుకోవాలనీ, రాజకీయ స్వాతంత్ర్యాన్ని ఆర్థిక పునాదిని బలపరచుకోవాలనే సమగ్రదృష్టి కాంగ్రెసు నాయకత్వానికి లోపించింది. ప్రభుత్వ యంత్రాంగంలో పేరుకుపోయిన అవినీతిని తొలగించేందుకు, అధిక ధరలతో కరుపుకాటకాలతో బాధపడుతున్న ప్రజలకు తక్షణం సహాయం అందజేసేందుకు ప్రజాస్వామ్య పక్షాలన్నిటి సహకారం అవసరమనే ఇంగితజ్ఞానం వారిలో మృగ్యమయింది

అదే సంకుచిత దృష్టిని రాష్ట్రపతి ఎన్నికసందర్భంలో కాంగ్రెసు పార్టీ తిరిగి ప్రదర్శించింది. అన్ని పక్షాలకు ఆమోద యోగ్యమయిన వారినే రాష్ట్రపతిగా ఎంచుకుందామనే వాగ్దానాన్ని భగ్నంచేసిన గౌరవం ఈసారికూడ ప్రధాని ఇందిరాగాంధీకే దక్కింది

ప్రతిపక్షాలన్నీ కలసి ఏకగ్రీవంగా సూచించిన శ్రీ కోకా సుబ్బారావు అభ్యర్థిత్వానికి పోటీగా కాంగ్రెసుపార్టీ అభ్యర్థిని ప్రకటించింది అలాగే ఉపరాష్ట్రపతి పదవికి కూడ పోటీపెట్టింది. చివరి దశలో జరిగిన రాజీ ప్రయత్నాలను కూడ కాంగ్రెసు నాయకత్వమే తృణీకరించింది

ఇలా ప్రతిపాదిత ప్రతిపక్షాలతో సంప్రదింపులు ప్రారంభించడం చివరకు తమ పారీవారికే ఉన్నత పదవులన్నిటినీ దక్కించుకోవాలని కాంగ్రెసు నాయుత్వం తాపత్రయ పడటం ఎందుకు జరుగుతోంది ?

అధికార పదవులు ప్రజాసేవ చేసేందుకనే దృష్టి కాంగ్రెసు పెద్దలకులేదు ప్రజలపై పెత్తనం చెలాయించడమే వారి ధ్యేయం. అందు చేతనే ఉన్నత పదవులన్నీ కాంగ్రెసుపార్టీ గుత్త సొమ్మనే అహంకారం వారినివెన్నాడుతోంది

కాంగ్రెసు నాయకమ్మన్యుల ఈ దురహంకార మనస్తత్వాన్ని ఓడించవలసిన కర్తవ్యం ప్రజాస్వామ్యవాదు లందరిపైన వుంది రాష్ట్రపతి ఎన్నిక అలాంటి సదవకాశాన్ని ప్రజాస్వామ్య వాదులందరికీ ఇస్తున్నది

అంతేకాదు ప్రస్తుతం ఎనిమిది రాష్ట్రాలలో కాంగ్రెసేతర మంత్రివర్గాలు అధికారంలో వున్నాయి కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్రాలకు మధ్య విభేదాలు సహజంగానే తలయెత్తుతాయి భారత రాజ్యాంగం యొక్క ఫెడరల్ విధానానికి నిజమైన అగ్నిపరీక్ష రాబోతున్నది ఇలాంటి సమయంలో కేంద్రప్రభుత్వాధికారంలో వున్న కాంగ్రెసుపార్టీ నిరంకుశంగా వ్యవహరించితే, రాష్ట్ర మంత్రివర్గాల ప్రజాభ్యుదయ కృషికి అడ్డుపడితే, ఆ తప్పులను వేలెత్తి చూపగలవారు రాష్ట్రపతిగా వుండటం అవసరం.

కాంగ్రెసుపార్టీ అభ్యర్థిగా వున్న జకీర్ హుసేన్ కేవలం ఆ పార్టీ ఆదేశాలకే తలవొంచే ప్రమాదం వుంది ప్రతిపక్షాలన్నిటి అభ్యర్థిగావున్న శ్రీకోకా సుబ్బారావు పక్షపాత రహితంగా వ్యవహరించేందుకు, కాంగ్రెసేతర మంత్రివర్గాలకు అన్యాయం జరుగకుండా చూసేందుకు అవకాశముంది

అందుచేత వివిధరాష్ట్రాలలోని అసెంబ్లీ సభ్యులు, పార్లమెంటు ఉభయసభల సభ్యులు రాష్ట్రపతి ఎన్నికలో తమ విధ్యుక్తధర్మాన్ని నిర్వర్తించగలరని ఆశించుతున్నాం. రాష్ట్ర స్వపరిపాలనను ఫెడరల్ విధానాన్ని బలపరచేందుకు, ఎన్నికల్లో ప్రజల తీర్పును ఖాతరుచేయని కాంగ్రెసు నాయకత్వానికి గుణపాఠం నేర్పేందుకు దీక్ష వహించాలని కోరుతున్నాం.

ప్రతిపక్షాల ఉమ్మడి అభ్యర్థిగా పోటీ చేస్తున్న శ్రీ కోకా సుబ్బారావుకు దిగ్విజయం చేకూర్చేందుకు ప్రజాస్వామ్యవాదులందరూ తోడ్పడగలరని విశ్వసించుతున్నాం

ఉద్యోగ విరమణ వయస్సు తగ్గింపుకు కేరళ ఉపాధ్యాయుల నిరసన

ఎర్నాకుళం, మే 3

ఉద్యోగ విరమణవయస్సు 60 సంవత్సరాలనుండి 55 సంవత్సరాలకు తగ్గిస్తూ, రాష్ట్ర ప్రభుత్వం చేసిన నిర్ణయానికి కేరళ ఎయిడెడ్ ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయుల యూనియన్ నిరసన తెలిపింది.

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక శివ మహాసభలు ఈ నెల 13, 14 తేదీలలో గుంటూరు జిల్లా పెదవడ్లపూడిలో, నేడు దేశంలో అతివేగంగా రాజకీయ పరిణామాలు జరుగుతున్న గొప్ప చారిత్రాత్మక దశలో జరుగనున్నాయి.

20 సంవత్సరాల కాంగ్రెస్ సుస్థిర పాలనానికి 9 రాష్ట్రాలలో ప్రజలు గండికొట్టారు. ఆ రాష్ట్రాలలో కాంగ్రెసేతర ఐక్యసంఘటనలు ఏర్పడి సామాన్య ప్రజలు కష్ట సుఖాలను విచారించే ప్రభుత్వాలు ఏర్పడ్డాయి. అందుచే ఆయా రాష్ట్రాలలోని కష్ట జీవులు కొత్తహుషారిని పిల్చుకొని, ఐక్య సంఘటనలలో ఉండే తమ ప్రతినిధుల ద్వారా తమ కోర్కెలను నెరవేర్చుకోవడానికి ఆత్యుత్సాహంగా ముందుకు కదులుతున్నారు.

(ఐదవ పుటలో సంచిక చూడండి)

ఇందులో ప్రధానంగా వ్యవసాయ కార్మికుల సమస్యలు. కనీస వేతనాలు. అధిక ధరల అలవెన్సులు ఇస్తున్నారు అనేక సమస్యలు త్వరితగతిని పరిష్కరించుకునే దిశగా పయనిస్తున్నారు.

ఈ ఐక్య సంఘటనప్రభుత్వాలనేర్పడిన రాష్ట్రాలలోనుండి రోజు రోజు వచ్చే వార్తలు ఇంకా కాంగ్రెస్ రాష్ట్రాలలో ఉన్నసామాన్య ప్రజలను కష్టజీవులను ఎంతో ఉత్తేజపరచేవిగా ఉంటున్నాయి.

కాంగ్రెస్ రాష్ట్రాలలో అన్ని తరగతుల ప్రజలు - అట్టడుగునవున్న వ్యవసాయకార్మికులు. పేద రైతులు మధ్యతరగతి ఎస్టేట్‌లోని పారిశ్రామిక కార్మికులు, మధ్య తరగతి ఉద్యోగులు. శ్రామిక మేధావులు వరకు అందరూ కలిసి తమప్రాతినిధ్యం వహించే వామపక్షప్రజాతంత్రపక్షాలన్నీ ఎకమైతమతమ రాష్ట్రాలలోనూ కాంగ్రెసును కూలద్రోసి ఐక్యసంఘం ఎన్నికలకు ఉవ్విళ్లూరుతున్నారు. నానాటికీ ప్రజాతంత్ర శక్తుల సమైక్య కార్యాచరణ కాలాన్నబట్టి సర్వత్రా వ్యక్తమౌతున్నది.

ఢిల్లీలో కాంగ్రెస్ పెత్తనం కూలిపోయే సమయం కూడా ఎంతో దూరంలో లేదన్న వార్తలు ప్రజలలో ఉత్సాహం కల్గిస్తున్నాయి.

ఆంధ్రప్రదేశ్ ప్రధానంగా వ్యవసాయ రాష్ట్రం. సూటికి 80 మందికి వ్యవసాయమే జీవనాధారంగా కలదు. గ్రామీణ ప్రజలలో సూటికి 40 మంది పూటలేని రెక్కలకష్టం అమ్ముకొని జీవించే వ్యవసాయ కార్మికులే. అందుచే దేశంలో అతివేగంగా జరిగిపోతున్న రాజకీయ పరిణామాల్లో ఆంధ్రప్రదేశ్ వెనుకబడి పోకుండా ఉండాలంటే సూటికి 40 మందిగా ఉన్న వ్యవసాయ కార్మికులకదలిక. రాజకీయ చైతన్యంలో కూడిన వారిఐక్యతా రాష్ట్రరాజకీయకమైన ప్రాధాన్యంకల్గిఉన్నాయి.

పెదవడ్లపూడి మహాసభ ప్రాధాన్యం

ఆంధ్రప్రజానీకపితామహునివర్గపోరాటాలకు నేతృత్వం చేస్తూ ఆంధ్ర రాజకీయ రంగంలో నేడు పెత్తనం చేస్తున్న పెత్తందారు, వర్గాలను, వారి ప్రతినిధులైన కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా సూటికి 40 మందిగా ఉన్న వ్యవసాయ కార్మికవర్గాన్ని కదిలింది రంగంలోకి దింపితీరాల్సిందే దేశంలో జరుగుతున్న రాజకీయ పరిణామాలను ఆంధ్ర ప్రజలు అయోగోలుగుతారు. భూకేటాయింపు, భూమి కోసం పెద్ద యెత్తున పోరాటాలు నాగిలించడం పైన, వ్యవసాయ విస్తరణాన్ని పరిపూర్తి చేయడంమీదనే ప్రజాతంత్ర విప్లవ పరిపూర్తికిఆంధ్ర ప్రజలుసాగిపోవడానికి తగిన పూర్వ లభించుతుంది.

గ్రామీణశ్రామికవర్గ పోరాటాలను రాజకీయ పోరాట స్థాయికి తీసుకొని పోవడం మీదనే నేడు ఆంధ్ర రాజకీయ రంగంలో సమాంతర పరిణామాలకు పూర్వరంగం ఏర్పడుతుంది పారిశ్రామికకార్మికులు, మధ్య తరగతి ప్రజలు పోరాటాలలో చేయీ చేయీ కలిసి ప్రజాతంత్ర విప్లవ కర్తవ్యాలను నెరవేర్చడానికి దీంపుతుంది.

ఇటీవలినిన్నటిల్లో జరుగుతుంటం వలననే పెదవడ్లపూడి మహాసభకు ఇంతవరకు ఎన్నడూ లేని మహత్తర ప్రాధాన్యం ఏర్పడుతుంది.

ఈ మహాసభ రాష్ట్ర ప్రజాఉద్యమాలకు ఒక సందేశంగా తన పాత్రను నిర్వహించబోతున్నది.

ఈ మహాసభ జయప్రదంగా జరుగడానికి తగు తోడ్పాటు ఇవ్వాలని ప్రదేశ్ కమ్యూనిస్టుపమితి తన కార్యకర్తలకు పిలుపు ఇచ్చింది.

విశాల ప్రాతిపదికతో ఆహ్వాన సంఘం

మహాసభ జరుగనున్న గుంటూరుజిల్లా పెదవడ్లపూడి రైతు వ్యవసాయ కార్మిక ఉద్యమాలకు బలమైన కేంద్రం, సుమారు పదిహేడు కిందట ఆంధ్ర రాష్ట్ర రైతు మహాసభను అత్యంత జయప్రదంగా ఇక్కడ జరిపిన మనత ఇక్కడి ఉద్యమానికి ఉంది.

ఏప్రిల్ 23 వ తేదీన ఆహ్వాన సంఘం ఏర్పడింది. ప్రజాసంఘాలలో బహుకాలంగా పనిచేస్తున్న పలువురు ప్రముఖులేకాక అనేక గ్రామాల పంచాయతీల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు కూడా ఈ ఆహ్వాన సంఘంలో ఉన్నారు. తాలూకా కమ్యూనిస్టు నాయకులు ప్రజాసేవకులు శ్రీ నాగళ్ళ రామకృష్ణయ్య అధ్యక్షతను ఏర్పడిన ఈ సంఘం విశిష్ట పనులను చక్కబరిచి తాలూకాలోని వివిధ గ్రామాలలో రైతు, వ్యవసాయ కార్మిక కార్యకర్తలు అప్పుడే కార్యరంగంలోకి దిగారు. అనేక పోట్లనుండి వినూత్న వార్తానాలు వస్తున్నాయి.

జొన్నలగడ్డ, గోరంట్ల గ్రామాల్లో కార్యకర్తలు కలిసి ఏర్పడి విశాలమైన వేదికలు ఏర్పాటుచేశారు. ధనియాలపేట సేకరిస్తున్నారు. గోరంట్ల గ్రామంలో కార్యకర్తలు కూడా కదిలారు.

పెదవడ్లపూడిలో ఏప్రిల్ 26 వ తేదీ నాటికే 10 బస్తాల ధాన్యం వచ్చాయి. ఒక రైతు 10 వేల తాటాకు యిస్తానని వాగ్దానం చేశారు.

ఒంగోలు తాలూకాలో వ్యవసాయ కార్మిక కార్యకర్తల సమావేశం జరిగింది. మహాసభకు 60 మంది ప్రతినిధులు ఇయులు దేశానికి నిర్ణయించారు. ఇంజరు పట్టాలకై ఆందోళనోద్యమంతో జోడించి వ్యవసాయ కార్మిక సభ్యత్వం. విశాలాంధ్ర పనులు కార్యక్రమాలు సాగించుకుంటున్నారు.

సత్తెనపల్లి తాలూకానుండి 80 మంది ప్రతినిధులు ఇయులుదేరుతున్నారు. 20 మందితో ఒకదళం ప్రచారం చేసుకుంటూ మహాసభకు రావాలని కార్యక్రమం వేసుకున్నారు. గుంటూరు తాలూకాలో వివిధ ప్రాంతాల్లో కూడా విస్తృత సమావేశాలు జరుగుతున్నాయి.

గుంటూరుజిల్లాలో వివిధ తాలూకాలలో కూడా కార్యకర్తల విస్తృత సమావేశాలు జరుగుతున్నాయి.

రాష్ట్రంలో వివిధప్రాంతాల్లో సన్నాహాలు

పెదవడ్లపూడి మహాసభకు తరలి రావడానికి తూర్పు గోదావరి జిల్లాలో పెదమైరిపల్లి వ్యవసాయ కార్మిక కేంద్రాలలో సన్నాహాలు జరుగుతున్నాయి జిల్లా వ్యవసాయ కార్మిక సంఘ కార్యవర్గం సమావేశమై వివిధ తాలూకాలలో 7 వేల సభ్యత్వం చేర్పించడానికి నిర్ణయించింది.

జిల్లా మహాసభ, జిల్లా వ్యవసాయ కార్మికోద్యమానికి ప్రధాన కేంద్రమైన రాజోలు తాలూకాలోని జగ్గన్నపేటలో ఈ నెల 5, 6 తేదీలలో జరుగుతుంది. రాష్ట్ర మహాసభకు 75 మంది ప్రతినిధులను ఈ మహాసభలో ఎన్నుకుంటారు. ఆహార సమస్యపై తీవ్రాందోళన జరపడానికి ఈ మహాసభలో కార్యక్రమం తీసుకుంటున్నారు. వ్యవసాయ కార్మికుల హక్కులకోసం ఐక్యకార్యాచరణకు కలిసి రావలసిందిగా విన్న రాజకీయపక్షాలు కల్గిన వ్యవసాయ కార్మిక కార్యకర్తలకు ఈ మహాసభ పిలుపు యివ్వనున్నది. ఒక రాజోలు తాలూకానే 40 గ్రామాల్లో సభ్యత్వం చేర్పించుతున్నారు.

కృష్ణాజిల్లాలో రాష్ట్రమహాసభసన్నాహాలు ముమ్మరంగా సాగుతున్నాయి. వివిధ గ్రామాలనుండి 300 మంది ప్రతినిధులు మహాసభకు రానున్నారు. పాలేళ్ళ జీతాలు, కూలీరేటు గురించి కరపత్రాలతో ప్రచారం సభ్యత్వం చేర్చే కార్యక్రమం జిల్లాలో వివిధ గ్రామాలలో ప్రారంభమయింది. మహాసభలోగానీనం 170 గ్రామాలలో వ్యవసాయ కార్మిక సభ్యత్వాన్ని చేర్పించడానికి సంఘాలు పెట్టడానికి నిర్ణయించారు.

మెదక్ జిల్లా నర్సాపురం, సిద్దిపేటతాలూకానుండి ఉత్సాహకరమైన వార్తలువస్తున్నాయి. సిద్దిపేట తాలూకాలో మే 6 వ తేదీన తాలూకా మహాసభ జరుగుతుంది. 1000 మంది ప్రతినిధులు. ఈ మహాసభకు రానున్నారు.

ఈ రెండు తాలూకాల నుండి రాష్ట్ర మహాసభకు 60 మంది ప్రతినిధులు రానున్నారు.

నల్గొండ, జహీరాబాద్ తాలూకాలలో వ్యవసాయ కార్మికోద్యమాన్ని పునర్నిర్మించేందుకు కృషిచేస్తున్నారు. సభ్యత్వం చేర్పించుతున్నారు. ప్రాథమిక సంఘాలు ఏర్పరుస్తున్నారు.

దక్షిణ నెల్లూరుజిల్లానుండి మహాసభకు 60 మంది ప్రతినిధులు రానున్నారు. సుమారు 6 వేల సభ్యత్వం చేర్పించడానికి కార్యక్రమం తీసుకున్నారు.

వరంగల్ తాలూకాలో వివిధ గ్రామాల నుండి 40 మంది ప్రతినిధులు వస్తున్నారు తాలూకాలో 3100 సభ్యత్వం చేర్పించాలని నిర్ణయించారు

అదేవిధంగా మానుకోట తాలూకాలో 3 వేల సభ్యత్వం చేర్పించడానికి 30 మంది ప్రతినిధులను ఎంపికచేశారు. నిర్ణయించారు. జనగాం తాలూకాలో 2½ వేల సభ్యత్వం చేర్పించుతున్నారు.

మొత్తం జిల్లాలో 10 వేల మందిని మహాసభలో సభ్యులుగా చేర్పించుటకు కార్యకర్తలు ఉత్సాహంగా కదులుతున్నారు.

శ్రీ విశ్వనాథ ముఖర్జీ ఆగమనం

పశ్చిమ బెంగాల్ ఐక్యసంఘటనప్రభుత్వ ఇరిగేషన్, వ్యవసాయ శాఖామంత్రి శ్రీ విశ్వనాథముఖర్జీ పెదవడ్లపూడి మహాసభకు రానున్నారు. బెంగాల్ ఐక్యసంఘటనప్రభుత్వంలోని ఇరిగేషన్ పనులను త్వరిత వరదతలంలో ఆహార సమస్యా పరిష్కారంలో శ్రీ విశ్వనాథ ముఖర్జీ కీలక మైన పాత్ర నిర్వహించుతున్నారు. కంట్రాక్టర్లు జరుపుతున్న అనేక మోసాలను అక్కడికక్కడే పట్టుకొని అంతంజేయడంతోపాటు, అటువంటి పనులకు టెండర్లు లేకుండా రైతాంగాన్ని వ్యవసాయ కార్మికులను సమీకరించి స్వల్పకాలంగా ఇరిగేషన్ పనులను చిన్న చిన్న ప్రాజెక్టులను నిర్వహించుతున్నారు. ఇటువంటి పనితనే ఇటీవల 13 మైళ్ళ కాల్వతవ్వకానికి శ్రీ విశ్వనాథ ముఖర్జీ ప్రారంభోత్సవంచేశారు. భారతవిద్యార్థి ఉద్యమంలోను, ఆపుపిమ్మట రైతాంగ ఉద్యమంలోను శ్రీవిశ్వనాథ ముఖర్జీకృషి చేశారు.

శ్రీ విశ్వనాథ ముఖర్జీ ముఖ్యమంత్రి బెంగాల్ ఐక్య సంఘటన ప్రభుత్వం ఏవిధంగా కృషి చేస్తున్నదో తెలుసుకోగల్గే అవకాశం కోసం మహాసభకు రానున్న వేలాది ప్రతినిధులు, ప్రేక్షకులు ఎదురు చూస్తున్నారు.

13 వ తేదీ కలకత్తానుండి విమానంపై శ్రీ విశ్వనాథముఖర్జీ విజయవాడకుమీదుగా పెదవడ్లపూడి చేరతారు. అక్కడ శ్రీ ముఖర్జీ పత్రికా గోష్ఠికూడా ఏర్పాటు చేస్తున్నారు.

మహాసభకు పార్లమెంటు సభ్యులు శ్రీ తెన్నేటి విశ్వనాథం, భారత కమ్యూనిస్టు పార్టీ ప్రధానకార్యదర్శి శ్రీ నంద్రాజవేశ్వరరావు పాల్గొనడానికి వస్తున్నారు.

విశాలాంధ్ర ప్రత్యేక సంచిక

పెదవడ్లపూడి 8 వ రాష్ట్ర వ్యవసాయ కార్మిక మహాసభ సందర్భంలో విశాలాంధ్ర ప్రత్యేకసంచిక 16 పేజీలతో వెలువడుతున్నది. రాష్ట్ర వ్యవసాయ కార్మికోద్యమ చరిత్ర, తెలంగాణా వ్యవసాయ విప్లవంలో వ్యవసాయ కార్మికుల వీరోచితపాత్ర, వ్యవసాయ కార్మిక పక్షపు వీరుల అమరగాథలు, ప్రజాతంత్ర విప్లవోద్యమంలో వ్యవసాయ కార్మిక వర్గ పాత్ర, ప్రస్తుత కర్తవ్యాలు మున్నగు అంశాలపై ప్రముఖులవ్యాసాలతో, ఆకర్షణీయమైన ముఖచిత్రంతో 13 వ తేదీ సాయంత్రానికే మహాసభ ప్రత్యేక సంచిక వెలువడుతుంది.

రాష్ట్ర వ్యవసాయ కార్మికోద్యమ చరిత్రలో పెదవడ్లపూడి మహాసభ అన్నిరీతులా చరిత్రాత్మక పాత్రను నిర్వహించనున్న దనడంలో ఎట్టిసందేహంలేదు.

[విశాలాంధ్ర ప్రత్యేక విలేకరి]

ప్రదేశ్ వ్యవసాయ కార్మిక 8 వ మహాసభను జయప్రదం చేయడానికి సర్వత్రాసన్నాహాలు

పెదవడ్లపూడి మహాసభ ప్రాధాన్యం

దేశంలో అతివేగంగా జరిగిపోతున్న రాజకీయ పరిణామాల్లో ఆంధ్రప్రదేశ్ వెనుకబడి పోకుండా ఉండాలంటే సూటికి 40 మందిగా ఉన్న వ్యవసాయ కార్మికులకదలిక. రాజకీయ చైతన్యంలో కూడిన వారిఐక్యతా రాష్ట్రరాజకీయకమైన ప్రాధాన్యంకల్గిఉన్నాయి.

విశాల ప్రాతిపదికతో ఆహ్వాన సంఘం

మహాసభ జరుగనున్న గుంటూరుజిల్లా పెదవడ్లపూడి రైతు వ్యవసాయ కార్మిక ఉద్యమాలకు బలమైన కేంద్రం, సుమారు పదిహేడు కిందట ఆంధ్ర రాష్ట్ర రైతు మహాసభను అత్యంత జయప్రదంగా ఇక్కడ జరిపిన మనత ఇక్కడి ఉద్యమానికి ఉంది.

ఏప్రిల్ 23 వ తేదీన ఆహ్వాన సంఘం ఏర్పడింది. ప్రజాసంఘాలలో బహుకాలంగా పనిచేస్తున్న పలువురు ప్రముఖులేకాక అనేక గ్రామాల పంచాయతీల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు కూడా ఈ ఆహ్వాన సంఘంలో ఉన్నారు. తాలూకా కమ్యూనిస్టు నాయకులు ప్రజాసేవకులు శ్రీ నాగళ్ళ రామకృష్ణయ్య అధ్యక్షతను ఏర్పడిన ఈ సంఘం విశిష్ట పనులను చక్కబరిచి తాలూకాలోని వివిధ గ్రామాలలో రైతు, వ్యవసాయ కార్మిక కార్యకర్తలు అప్పుడే కార్యరంగంలోకి దిగారు. అనేక పోట్లనుండి వినూత్న వార్తానాలు వస్తున్నాయి.

జొన్నలగడ్డ, గోరంట్ల గ్రామాల్లో కార్యకర్తలు కలిసి ఏర్పడి విశాలమైన వేదికలు ఏర్పాటుచేశారు. ధనియాలపేట సేకరిస్తున్నారు. గోరంట్ల గ్రామంలో కార్యకర్తలు కూడా కదిలారు.

పెదవడ్లపూడిలో ఏప్రిల్ 26 వ తేదీ నాటికే 10 బస్తాల ధాన్యం వచ్చాయి. ఒక రైతు 10 వేల తాటాకు యిస్తానని వాగ్దానం చేశారు.

ఒంగోలు తాలూకాలో వ్యవసాయ కార్మిక కార్యకర్తల సమావేశం జరిగింది. మహాసభకు 60 మంది ప్రతినిధులు ఇయులు దేశానికి నిర్ణయించారు. ఇంజరు పట్టాలకై ఆందోళనోద్యమంతో జోడించి వ్యవసాయ కార్మిక సభ్యత్వం. విశాలాంధ్ర పనులు కార్యక్రమాలు సాగించుకుంటున్నారు.

సత్తెనపల్లి తాలూకానుండి 80 మంది ప్రతినిధులు ఇయులుదేరుతున్నారు. 20 మందితో ఒకదళం ప్రచారం చేసుకుంటూ మహాసభకు రావాలని కార్యక్రమం వేసుకున్నారు. గుంటూరు తాలూకాలో వివిధ ప్రాంతాల్లో కూడా విస్తృత సమావేశాలు జరుగుతున్నాయి.

గుంటూరుజిల్లాలో వివిధ తాలూకాలలో కూడా కార్యకర్తల విస్తృత సమావేశాలు జరుగుతున్నాయి.

రాష్ట్రంలో వివిధప్రాంతాల్లో సన్నాహాలు

పెదవడ్లపూడి మహాసభకు తరలి రావడానికి తూర్పు గోదావరి జిల్లాలో పెదమైరిపల్లి వ్యవసాయ కార్మిక కేంద్రాలలో సన్నాహాలు జరుగుతున్నాయి జిల్లా వ్యవసాయ కార్మిక సంఘ కార్యవర్గం సమావేశమై వివిధ తాలూకాలలో 7 వేల సభ్యత్వం చేర్పించడానికి నిర్ణయించింది.

జిల్లా మహాసభ, జిల్లా వ్యవసాయ కార్మికోద్యమానికి ప్రధాన కేంద్రమైన రాజోలు తాలూకాలోని జగ్గన్నపేటలో ఈ నెల 5, 6 తేదీలలో జరుగుతుంది. రాష్ట్ర మహాసభకు 75 మంది ప్రతినిధులను ఈ మహాసభలో ఎన్నుకుంటారు. ఆహార సమస్యపై తీవ్రాందోళన జరపడానికి ఈ మహాసభలో కార్యక్రమం తీసుకుంటున్నారు. వ్యవసాయ కార్మికుల హక్కులకోసం ఐక్యకార్యాచరణకు కలిసి రావలసిందిగా విన్న రాజకీయపక్షాలు కల్గిన వ్యవసాయ కార్మిక కార్యకర్తలకు ఈ మహాసభ పిలుపు యివ్వనున్నది. ఒక రాజోలు తాలూకానే 40 గ్రామాల్లో సభ్యత్వం చేర్పించుతున్నారు.

కృష్ణాజిల్లాలో రాష్ట్రమహాసభసన్నాహాలు ముమ్మరంగా సాగుతున్నాయి. వివిధ గ్రామాలనుండి 300 మంది ప్రతినిధులు మహాసభకు రానున్నారు. పాలేళ్ళ జీతాలు, కూలీరేటు గురించి కరపత్రాలతో ప్రచారం సభ్యత్వం చేర్చే కార్యక్రమం జిల్లాలో వివిధ గ్రామాలలో ప్రారంభమయింది. మహాసభలోగానీనం 170 గ్రామాలలో వ్యవసాయ కార్మిక సభ్యత్వాన్ని చేర్పించడానికి సంఘాలు పెట్టడానికి నిర్ణయించారు.

మెదక్ జిల్లా నర్సాపురం, సిద్దిపేటతాలూకానుండి ఉత్సాహకరమైన వార్తలువస్తున్నాయి. సిద్దిపేట తాలూకాలో మే 6 వ తేదీన తాలూకా మహాసభ జరుగుతుంది. 1000 మంది ప్రతినిధులు. ఈ మహాసభకు రానున్నారు.

ఈ రెండు తాలూకాల నుండి రాష్ట్ర మహాసభకు 60 మంది ప్రతినిధులు రానున్నారు.

నల్గొండ, జహీరాబాద్ తాలూకాలలో వ్యవసాయ కార్మికోద్యమాన్ని పునర్నిర్మించేందుకు కృషిచేస్తున్నారు. సభ్యత్వం చేర్పించుతున్నారు. ప్రాథమిక సంఘాలు ఏర్పరుస్తున్నారు.

దక్షిణ నెల్లూరుజిల్లానుండి మహాసభకు 60 మంది ప్రతినిధులు రానున్నారు. సుమారు 6 వేల సభ్యత్వం చేర్పించడానికి కార్యక్రమం తీసుకున్నారు.

వరంగల్ తాలూకాలో వివిధ గ్రామాల నుండి 40 మంది ప్రతినిధులు వస్తున్నారు తాలూకాలో 3100 సభ్యత్వం చేర్పించాలని నిర్ణయించారు

అదేవిధంగా మానుకోట తాలూకాలో 3 వేల సభ్యత్వం చేర్పించడానికి 30 మంది ప్రతినిధులను ఎంపికచేశారు. నిర్ణయించారు. జనగాం తాలూకాలో 2½ వేల సభ్యత్వం చేర్పించుతున్నారు.

మొత్తం జిల్లాలో 10 వేల మందిని మహాసభలో సభ్యులుగా చేర్పించుటకు కార్యకర్తలు ఉత్సాహంగా కదులుతున్నారు.

శ్రీ విశ్వనాథ ముఖర్జీ ఆగమనం

పశ్చిమ బెంగాల్ ఐక్యసంఘటనప్రభుత్వ ఇరిగేషన్, వ్యవసాయ శాఖామంత్రి శ్రీ విశ్వనాథముఖర్జీ పెదవడ్లపూడి మహాసభకు రానున్నారు. బెంగాల్ ఐక్యసంఘటనప్రభుత్వంలోని ఇరిగేషన్ పనులను త్వరిత వరదతలంలో ఆహార సమస్యా పరిష్కారంలో శ్రీ విశ్వనాథ ముఖర్జీ కీలక మైన పాత్ర నిర్వహించుతున్నారు. కంట్రాక్టర్లు జరుపుతున్న అనేక మోసాలను అక్కడికక్కడే పట్టుకొని అంతంజేయడంతోపాటు, అటువంటి పనులకు టెండర్లు లేకుండా రైతాంగాన్ని వ్యవసాయ కార్మికులను సమీకరించి స్వల్పకాలంగా ఇరిగేషన్ పనులను చిన్న చిన్న ప్రాజెక్టులను నిర్వహించుతున్నారు. ఇటువంటి పనితనే ఇటీవల 13 మైళ్ళ కాల్వతవ్వకానికి శ్రీ విశ్వనాథ ముఖర్జీ ప్రారంభోత్సవంచేశారు. భారతవిద్యార్థి ఉద్యమంలోను, ఆపుపిమ్మట రైతాంగ ఉద్యమంలోను శ్రీవిశ్వనాథ ముఖర్జీకృషి చేశారు.

శ్రీ విశ్వనాథ ముఖర్జీ ముఖ్యమంత్రి బెంగాల్ ఐక్య సంఘటన ప్రభుత్వం ఏవిధంగా కృషి చేస్తున్నదో తెలుసుకోగల్గే అవకాశం కోసం మహాసభకు రానున్న వేలాది ప్రతినిధులు, ప్రేక్షకులు ఎదురు చూస్తున్నారు.

13 వ తేదీ కలకత్తానుండి విమానంపై శ్రీ విశ్వనాథముఖర్జీ విజయవాడకుమీదుగా పెదవడ్లపూడి చేరతారు. అక్కడ శ్రీ ముఖర్జీ పత్రికా గోష్ఠికూడా ఏర్పాటు చేస్తున్నారు.

మహాసభకు పార్లమెంటు సభ్యులు శ్రీ తెన్నేటి విశ్వనాథం, భారత కమ్యూనిస్టు పార్టీ ప్రధానకార్యదర్శి శ్రీ నంద్రాజవేశ్వరరావుగార్లు కూడా వస్తున్నారు.

విశాలాంధ్ర ప్రత్యేక సంచిక

పెదవడ్లపూడి 8 వ రాష్ట్ర వ్యవసాయ కార్మిక మహాసభ సందర్భంలో విశాలాంధ

ఉపరాష్ట్రపతి స్వదేశాగమనం

ఢిల్లీ విమానాశ్రయంలో పలువురి స్వాగతం

న్యూఢిల్లీ, మే 3

అమెరికా పర్యటన ముగించుకున్న భారత ఉపరాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుసేన్ యీరోజు ఉదయం బొంబాయి మీదుగా ఢిల్లీకి తిరిగి వచ్చారు.

కేంద్ర మంత్రులు డాక్టరు కె. యల్. రావు, డాక్టరు చంద్రశేఖర్, రాజ్యసభ ఉపాధ్యక్షులు శ్రీమతి వైలెట్ ఆల్వా, మరికొందరు పార్లమెంటు సభ్యులు డాక్టరు జాకీర్ హుసేన్‌కు పాలం విమానాశ్రయంలో స్వాగతమిచ్చారు.

రేడియో

శుక్రవారం — మే 5
శక 1888 ★ వైశాఖ 15

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉదయం: 6.00 వందేమాతరం. సుప్రభాతం-ప్రసారవిశేషాలు; 6.10 భక్తిరంజని; 6.40 అం. వార్తలు; 6.45 సూక్తిముక్తావళి; 6.50 బజారు దరలు; 6.55 విరామ సంగీతం; 7.00 తె. వా; 7.15 గాంధీ మార్గము; 7.40 వి. బి కవితకుర్గ; 8.00 అం. వా; 8.15 హిం. వా; 8.30 హైదరాబాద్ వలె; 9.00 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 12.30 కా. కార్యక్రమం; 1.00 వనితావాణి; 1.30 ఆం వా; 1.40 హిం. వా; 1.50 తె. వా; 2.00 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5.30 స్థానిక ప్రకటనలు; 5.35 లలిత సంగీతం; 6.00 అం. వా; 6.05 ప్రాం. వా; 6.15 వాద్య బృందం; 6.25 ముఖ్య ప్రకటనలు; విరామ సంగీతం; 6.30 వంటకీమలు; 7.00 తె. వా; 7.15 జయభేరి - రూపకం; 7.30 త్యాగయ్య - సంక్షిప్త శబ్దచిత్రం; 9.00 ఆం. వా; 9.15 వార్తలు; 9.20 విరామ సంగీతం; 9.30 సాహిత్యనందిని; 10.00 వి. బి. కనకదుర్గ; 10.30 ఆం; వా; 10.35 జన గణమన - ప్రసారసమాప్తి.

హైదరాబాద్ (ఎ)

405.4 మీ. (740 కిలోసై.)

ఉదయం: 6.00 వందేమాతరం-సుంగళ ధ్వని; 6.10 భక్తిరంజని; 6.40 అం. వా; 6.45 సూక్తిముక్తావళి; 6.50 వాద్యగోష్ఠి 6.55 హితవచనం; 7.00 తె. వా; 7.15 గాంధీ మార్గము; 7.40 విరామ సంగీతం; 7.45 శాస్త్రీయ సంగీత; 8.00 అం. వా; 8.15 హిం. వా; 8.30 తె. చంద్రమౌళి; 9.00 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 12.30 కా. కార్యక్రమం; 1.00 వి. రిలే; 1.30 ఆం. వా; 1.40 చిత్రసీమ, 1.50 తె. వా; 2.00 వాతావరణ సూచన, 2.30 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5.30 స్థానిక ప్రకటనలు; 5.35 లలిత సంగీతం; 5.50 వద్య పఠనం; 6.00 అం. వా; 6.05 ప్రాం. వా; 6.15 ప్రాం. వా. ఉర్దూ; (హైదరాబాద్ - కడపలు మాత్రమే) 6.25 ముఖ్య ప్రకటనలు; 6.30 గ్రామస్థుల వేడియో గోష్ఠి; 7.00 తె. వా; 7.15 జయభేరి-రూపకం; 7.30 త్యాగయ్య-సంక్షిప్త శబ్దచిత్రం; 9.00 ఆం. వా; 9.15 వార్తలు; 9.40 విరామ సంగీతం; 9.30 సాహిత్యనందిని; 10.0 తె. చంద్రమౌళి; 10.30 ఆం. వా; 10.35 హిం. వా; 10.40 జన గణ మన ప్రసార సమాప్తి.

కడప

333.3 మీ. (900 కిలో సై)

సా॥ 5.30 నుండి రాత్రి 10.40 వరకు శనివారములు మాత్రం

సా॥ 5.30 నుండి రా॥ 11.10 వరకు

విశాఖపట్నం

322.5 మీ. (930 కిలో సై.)

సా॥ 5.30 నుండి రా॥ 11.40 వరకు

హైద్రాబాద్ - (బి)

283 మీ (1060 కిలో సై.)

మధ్యాహ్నం: 2.00 సుయతీముతాబ్కాల్; 2.10 ఉ. వా; 2.20 ప్రాదేశిక సంగీత; 2.30 బయాల్; 3.00 ప్రసార సమాప్తి.

రాత్రి: 8.00 బయాల్; 8.45 ప్రజల నేయాలు; 9.00 హిందీలో కార్యక్రమం; 9.15 ఉ. వా; 9.30 ఉర్దూలో కార్యక్రమం; 10.00 ప్రసార సమాప్తి.

మద్రాసు - (బి)

211.3 మీ. (1420 కిలో సై)

ఉదయం: 6.00 వందేమాతరం, మంగళ గానం; 6.40 అం. వా; 6.45 సు. ఎ. వలె; 7.00 తె. వా; 7.15 సంగీత పంజరి; 7.30 నాదస్వరం; 8.00 అం. వా; 8.15 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 11.55 సు. ఎ. వలె; 1.00 ఆంగ్లం; 1.30 అం. వా; 1.40 హిం. వా; 1.50 తె. వా; 2.00 ప్రసార సమాప్తి.

(3.30 నుండి 6.40 వరకు 60.98 మీ. గూడా)

సాయంత్రం: 5.30 ఆంగ్లం; 6.00 అం. వా; 6.15 సు. ఎ వలె; 6.15 విరామ సంగీతం; 6.20 స్థానిక ప్రకటనలు; 6.45 సు. ఎ. వలె; 7.00 తె. వా; 7.15 జయభేరి - రూపకం; 7.30 గీతమాలిక; 8.00 ఆంగ్లం; 8.15 మధుర గీతం; 8.30 సు. ఎ. వలె; 8.45 శాస్త్ర సంగీతం. 9.00 అం. వా; 9.15 వార్తలు; 9.20 విరామ సంగీతం; 9.40 ఆంగ్లం; 10.00 అం. వా; 0.05 జనగణ మన. ప్రసార సమాప్తి.

రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి పదవులకు ఎన్నికలు జరగడానికి కారణాలు

మే 6 వ తేదీన రాష్ట్రపతి ఎన్నికలు జరుగుతాయి. అదే రోజు నూతన ఉపరాష్ట్రపతి కూడ ఎన్నుకోబడతారు. రాష్ట్రపతిని పార్లమెంటు ఉభయసభలకు చెందిన సభ్యులూ రాష్ట్ర శాసనసభల సభ్యులూ కలిసి ఎన్నుకొంటారు. ఉప రాష్ట్రపతిని పార్లమెంటు సభ్యులు మాత్రమే ఎన్నుకొంటారు. ఇవి ప్రత్యక్ష ఎన్నికలు కావని వేరే చెప్పనవసరము లేదు.

రాష్ట్రపతి ఎన్నిక విషయంలో మొట్టమొదటిసారి దేశవ్యాప్తమైన ఆసక్తి వ్యక్తమయింది. పెద్ద వివాదమూ చెలరేగుతున్నది, ప్రజాస్వామ్య వ్యవస్థలో ఇందుకు ఆవేదనపడవలసిన కారణమేమీ లేదు. ఎన్నికలంటే నిజానికి దృక్పథాలు, అభిప్రాయాలు వ్యక్తీకరించడమే గదా పరి. అయితే ఈసారి రాష్ట్రపతి ఎన్నికలలో కేవలం విభిన్న దృక్పథాల వ్యక్తీకరణకు మించిన విశేష మొకటిపుంది.

నూతన రాష్ట్రపతిగా ఎవరుండాలి? ఎవరు ఉండకూడదు అనే చర్చల్లో కృతకమైన రాద్ధాంతాలు, సమస్యను పక్కదోవపట్టించే విషయాలు ప్రవేశపెట్టడం జరిగింది. రాష్ట్రపతి పదవికి తమ అభ్యర్థిని ప్రకటించిన ప్రతిపక్షాల వైఖరిని సరొక సారి స్పష్టీకరించడం అవసరం. ఎందుకంటే, కాంగ్రెస్ నాయకులు, మరికొందరు ఎన్నికలలో ఇమిడిపున్న వాస్తవ సమస్యలను మరుగుపరచడానికి ప్రయత్నిస్తున్నారు.

ఈ సందర్భంలో మనం గుర్తుంచుకోవలసిన మొట్టమొదటి విషయ మేమిటంటే 1967కు, 1952, 1957, 1962 సంవత్సరాలతో పోలికే లేదు. అప్పుడు కాంగ్రెస్‌కు ఎంత పెద్దమెజారిటీ వుండేదంటే ఆ పార్టీ రాష్ట్రపతి పదవికి ఒక అభ్యర్థిని నిర్ణయించడంతో సమస్య ముగిసేది. 1952లో ప్రతిపక్షాలుతమ అభ్యర్థిని పోటీ పెట్టినా అది కేవలం లాంఛనానికి మాత్రమే.

కాని ఇప్పుడు పరిస్థితి మారింది. సాధారణ ఎన్నికలలో కాంగ్రెస్ సంపాదించిన ఓట్లు 40 శాతంకూడా లేవు. కాని అంతకన్నా ముఖ్యమైన విషయమేమంటే రాష్ట్రపతి ఎన్నికలో పాల్గొనే ఒక ముఖ్యవిభాగమైన రాష్ట్ర శాసనసభలలో కాంగ్రెస్ తన కున్న మెజారిటీ కోల్పోయింది.

ఈ విభాగంలో ప్రతిపక్షాల కన్నిటికీ కలిసి కాంగ్రెస్‌కన్నా ఎక్కువ ఓటున్నాయి.

అంతేకాదు, భారత యూనియన్‌లో గల 16 రాష్ట్రాలలో ఎనిమిదింటిలో ప్రతిపక్షాలు అధికారంలో వున్నాయి. కనీసం అయిదు కాంగ్రెసేతర ముఖ్యమంత్రులు ప్రతిపక్షాల అభ్యర్థియైన కోకా సుబ్బారావు నామినేషన్ స్వతంత్ర సంతకాలు చేశారు. వీరిలో కొన్ని కోట్ల జనాభా కలిగిన ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రికూడా వున్నారు. 50 కోట్ల భారతీయులలో 30 కోట్లమంది కాంగ్రెసేతర పక్షాల పాలనలోవున్న రాష్ట్రాలలో నివసిస్తున్నారనే విషయం ఉపేక్షింపరాదు.

మనది ఫెడరల్ రాజ్యాంగ వ్యవస్థ అంటున్నాము. రాష్ట్రాలలోను కేంద్రంలోను కాంగ్రెస్ ఏకవ్యక్తి పరిపాలన సాగించే రోజుల్లో మనదేశం ఒక ఫెడరేషన్ అనే విషయం మరుగునపడిపోయింది.

రాజ్యాంగ వ్యవస్థయొక్క ఫెడరల్ లక్షణాలు సక్రమంగా అమలుజరగకుండే రాజ్యాంగ వ్యవస్థకే ప్రమాద మేర్పడుతుంది.

రాష్ట్రపతి ఏక కేంద్ర రాజ్యవ్యవస్థకు గాక ఫెడరేషన్‌కు అధ్యక్షుడుగా, ఐనధర్మాన్ని నిర్వర్తించవలసి వుంటుంది. ఇటీవల సార్వత్రిక ఎన్నికల తర్వాత ఈ అంశానికి అత్యంత ప్రాధాన్యమేర్పడింది.

రాష్ట్రపతిని ఎన్నుకొనే పార్లమెంటు విభాగంలో కాంగ్రెసు మెజారిటీ స్వల్పమైనది. లోక్‌సభలో కాంగ్రెసుకుగల మెజారిటీ 40 శాతన్న తక్కువే. ప్రతిపక్షాల సహకారం లేకుండా రాజ్యాంగ చట్టాన్ని సవరించడానికి కాంగ్రెస్ మెజారిటీ చాలదని గుర్తించడం అవసరం. అయితే రాజ్యసభలో కాంగ్రెస్‌కు పెద్ద మెజారిటీవుంది. కాంగ్రెస్‌సభ్యులు 159 మందికాగా ప్రతిపక్ష సభ్యులు 75 మందే వున్నారు.

అయితే ఒక కోటాపద్ధతిలోను నిర్ణీత నిష్పత్తి ప్రాతిపదికపైన రాష్ట్ర శాసనసభలచే ఎన్నుకోబడే రాజ్యసభ కొత్తగా ఏర్పడిన రాష్ట్ర శాసనసభలలోని వాస్తవ పరిస్థితిని ప్రతిబింబించడం లేదు. ఉదాహరణకుతమిళనాడు కొత్తగా రాజ్యసభను ఏర్పరిస్తే అందులో కూడా కాంగ్రెస్‌కు మెజారిటీ వుండదు.

ఇతర సంస్థలపై ఆధారపడివున్న వాటికి సంబంధం లేకుండా బతికే విసర్జిత ప్రతిపత్తిని మన రాజ్యాంగ చట్టం రాజ్యసభకు ఇస్తున్నది.

రాజ్యసభను ఎన్నుకొనే రాష్ట్ర శాసనసభలలో కాంగ్రెస్ మెజారిటీ కోల్పోయిన, రాజ్యసభలో మాత్రం కాంగ్రెసు పెద్ద మెజారిటీవుండడంలోని వైపరీత్యం, పరస్పర విరుద్ధం మన రాజ్యాంగంలోని లోపం.

ఈ రాజ్యసభలో వున్న ఈ మెజారిటీపై ఆధారపడి కాంగ్రెస్‌పార్టీ, శాసన సభలలో అనుకున్న లోటును భర్తీచేసుకొని రాష్ట్రపతి ఎన్నికల్లో గట్టెక్కడానికి ప్రయత్నిస్తున్నది. ఇది మనరాజ్యాంగ వ్యవస్థకుగాని, రాష్ట్రపతి ఎన్నికయ్యే వ్యక్తికిగాని ప్రతిష్ఠాకరంకాదు. వీటివల్ల మెజారిటీ రాజ్యాంగ మూలాలే మారిపోతున్నాయి.

ఈ విషయాలన్నీ దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ నాయకత్వం నూతన రాష్ట్రపతి ఎన్నికల విషయంలో ప్రతిపక్షాలతో తప్పులు జరిపి వీరాభిప్రాయానికి కృషిచేసి వుండవలసింది. కాని అది జరగలేదు.

కాంగ్రెస్‌కు ప్రతిపక్షాలకు మధ్య ఈ సమస్యపై సమరిస్థితి ఉప్పొంగి కిరిరి ఆవకాశం లేగడలేకపోలేదు. కాంగ్రెస్‌పార్టీ రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి పదవులకు తన అభ్యర్థులనుప్రకటించిన తరువాతకూడా ప్రతిపక్షాలు ఇప్పటికీ కూడా ఏకాభిప్రాయం కోసం కాంగ్రెస్‌తో సంప్రదింపులు జరుపుతూనే వున్నవని ప్రకటించాయి.

దీనికి ప్రధానమండి వచ్చిన సహకార సమితి: ప్రతిపక్షాలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను బలపరచవలసిందిగా ఆమె శ్రీ నిజాలింగప్పకు లేఖ వ్రాసింది. ఆమె కాని మరే కాంగ్రెస్ నాయకులుగాని తర్వలకై ప్రతిపక్షాల నాయకులను ఆహ్వానించలేదు. నేను పార్లమెంటులోవున్న ప్రతిపక్షాల యూనియన్‌లోని సగం రాష్ట్రాలలో పరిపాలన నాగిస్తున్నప్పటికీ వాటిపట్ల కాంగ్రెస్ అవలంబించిన వైఖరి ఇదీ.

మరో విషయం. గతంలో కాంగ్రెసు ఉపరాష్ట్ర ఎంపికి పదోరకాలపార్టీవ్యక్తిని నిలబెట్టలేదు. కాని ఈ సారి కాంగ్రెస్ ఆ సంప్రదాయానికి కూడా తిలోదకాలిచ్చి వృద్ధకాంగ్రెస్ నాయకుడూ, మాజీ కాంగ్రెస్ మంత్రి ప్రస్తుతం ఒక రాష్ట్ర గవర్నరూ అయిన శ్రీ వి.వి. గిరిని ఈ పదవికి నిలిపింది.

రాష్ట్రపతిగా శ్రీ జాకీర్‌హుసేన్‌కు ఉపరాష్ట్రపతిగా శ్రీ కోకా సుబ్బారావును ఏకగ్రీవంగా ఎన్నుకొందామనే భావనను కూడ కాంగ్రెస్ అధ్యక్షులు, సిండికేట్, పాటిల్, చవాన్ మొదలగువారు తోసిపుచ్చారు. తాము నిర్ణయించిన అభ్యర్థి ఓడిపోతే వచ్చే పరిణామాలను గురించిన భయంతో, ప్రతిపక్షాలతో సమ్రంధానికిరావాలనే శ్రీమతి ఇందిరా ఇష్టంపై సంధాలి. ఏకగ్రీవమనేప్పుడు మాటికి సూచనప్పుడు జరగను.

అందుచే ఒక ఉప్పుడి పరిస్థితి కూడ మన్నాన్ని తమగొనాలి. ప్రతిపక్షాలను సంప్రదించినంత వరకు ఈ ఉన్నత పదవులకు శ్రీ సుబ్బారావు, ప్రొఫెసర్ హుమాయిన్‌లను అభ్యర్థులుగా నిర్ణయించడంలో ఉప్పుడి పరిస్థితి మారిపోయింది. అధికారపార్టీకి అంగీకారయోగ్యంకాక పోయినంతమాత్రానఇది అర్థరహితంగా కాజాలదు.

రాష్ట్రపతి విధులు

రాష్ట్రపతి విధులను గురించి మా అభిప్రాయాలు అందరికీ తెలిసినవే. రాష్ట్రపతి రాజ్యవ్యవస్థకు రాజ్యాంగ బద్ధ అధినేతగా మంత్రివర్గ సలహాలను అనుసరించే వ్యవహరించాలని రాజ్యాంగ చట్టం నిర్దేశిస్తున్నది. ఏ సందర్భంలో నూ, ఏ పరిస్థితులలోనూ పార్లమెంటులో అధికారాన్ని తోసిరాజనరాదు. పార్లమెంటులో అధికారాన్ని గెలిచిన పక్షం ఏర్పరచిన మంత్రివర్గం ప్రజలకు జవాబుదారీ. రాజ్యాంగబద్ధంగా విషయంస్పష్టంగా పేర్కొంటున్నది.

అయితే రాజ్యాంగ చట్టాన్ని రక్షించడం కూడా అయన విధి. ప్రజాస్వామ్య మూలాలు అంటగా నిలబడటంతా, రాజ్యాంగ చట్టాన్ని రక్షించడం ఎవ్వరికీ సాధ్యంకాదు. కాంగ్రెస్ ప్రభుత్వం లోగడ అనేక అన్యాయాలు చేసినట్టు కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ చట్టాన్ని బాహాటం చేయకుండా పోతే రాష్ట్రపతి నైతికంగా తనకుగల అధికారాన్ని ఉపయోగించాలి. అవసరమైతే రాజీనామా ఇవ్వాలి.

ఏ పరిస్థితిలోనూ రాష్ట్రపతి పార్లమెంటుకు బాధ్యత వహిస్తున్న మంత్రి వర్గ విషయాలు చేపట్టరాదు. ఇక ఆయన పార్లమెంటుకు ధిక్కరించే సందర్భాలేమీ. ఎందుకంటే అది ప్రజాస్వామిక విరుద్ధంగా అధికారాలు స్వగతంచేసుకొనటమే అవుతుంది తాను ఎన్నికయితే, రాజ్యాంగం నిర్దేశించిన విధంగా తన ధర్మాలకు నిర్వహిస్తానని శ్రీ సుబ్బారావు ప్రకటించడంవల్ల మంచి పని చేశారు. ఆయన చెప్పిన మాటలను నమ్ముదాం

రాష్ట్రపతి రాజ్యాంగంచట్ట రక్షణకై కనీసం తన నైతిక అధికారాన్ని కూడా వినియోగించక పోవడమే ఇంతవరకు మనకు ఎదురవుతున్న చిక్కు. సంభావ్య వ్యక్తిత్వంవున్నప్పటికీ, సిరాదాకృష్ణకాలంలో ఇదే జరిగింది. ఆయన రాష్ట్రపతిగావున్నప్పుడే కాంగ్రెసు ప్రభుత్వం అతి ఘోరమైన నేరాలు చేసింది.

దేశరక్షణ నిబంధనలు, యాకవిలువ తగ్గింపు, అమెరికాకు దాసోహమనే జాతీయ వ్యతిరేక చర్యలు. 1965 లో ఎన్నికయిన కేరళ శాసనసభ రద్దు - ఇలాఎన్నెన్నో ఉదాహరణలు పేర్కొనవచ్చు. కాంగ్రెస్‌పరమత్వం ఇంతటి ఘోరాపరాధాలకు ఒడిగడుతుంటే శ్రీ రాధాకృష్ణ వీటిని నిరసించడమూ లేక తన పదవికి రాజీనామా ఇవ్వడమూ చేయకుండా వీటన్నిటికీ అమోదముద్ర వేశారు.

శ్రీ జాకీర్ హుసేన్ బలహీనత

శ్రీ రాధాకృష్ణలాంటి వ్యక్తే తనమీద్యుక్త ధర్మ నిర్వహణలో ఇంత ఘోరంగా విఫలుడైతే కాంగ్రెస్ నిలబెట్టిన కొత్త అభ్యర్థి ఏదో మాటి చేస్తాడని సమ్మల్ని నమ్మమంటారా? వాస్తవంలో కాంగ్రెస్ నాయకులు ఆయన్ను ఈ పదవికి నిలబెట్టడానికి కారణం తమ వివాదాన్ని వ్యతిరేకించగలవైర్యం ఆయనకు లేదని వారు నమ్ముతూవుండటమే. డాక్టర్ జాకీర్ హుసేన్ వ్యక్తిగతంగా మంచివాడే కావచ్చు. కాని ఈ సందర్భంలో మంచితనం ప్రధానకేపలంకాదు. దేశ రాజ్యాంగంలోని అత్యున్నత స్థానాన్ని గురించిమనం చర్చిస్తున్నాము.

లేక శ్రీ సుబ్బారావు ఈ పదవికి ఎన్నికైతే ఆ పదవి వెనుక కనీసం ప్రతిపక్షాల ఏకాభిప్రాయమైనా వ్యక్తీకరుంది. రాష్ట్రపతి పదవిని ప్రత్యక్షంగానో, పరోక్షంగానో ఏకగ్రీవంగా సాధనంగామారడానికి ఇది పెద్ద అవరోధంగా వుంటుంది. ప్రతిపక్షాలు ప్రతిపాదించిన వ్యక్తి అభ్యర్థుడైన సన్నాయి. అభ్యర్థిని విధులు రాజ్యాంగ, రాజకీయ రంగాలలో నిష్పక్షపాతమైన జాతీయ ప్రజాపక్షాలను గూర్చి వారు అన్యాయే మారిపోతున్నట్టుంది. ఏ పార్టీతోనూ తనకు సంబంధంలేదని శ్రీ సుబ్బారావు పలుమార్లు స్పష్టం చేసినప్పటికీ అయనకు పార్టీముద్ర వేయడం అన్యాయం. అక్రమం.

స్వతంత్రపార్టీ తోకబట్టుకొని పోతున్నారని మాపై ఆరోపణలు చేసే వీరే కాంగ్రెసు నాయకులు ప్రతిపక్షాలకు చేసిన అవమానాన్ని దిగమింగి కాంగ్రెసు అభ్యర్థులకు ఓటు చేయవలసిందిగా కోరడం గమనార్హం. అభ్యర్థనవాస్తు ఇటువంటి చాకచాలు ప్రచారానికి ప్రతిపక్షాలు, ప్రజలు మోసపోవడం లేదు.

శ్రీ సుబ్బారావును బలపరుస్తున్న ప్రతిపక్షాలలోనుడే మరొక పార్టీని అనుసరించడం లేదు. కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా ఓటు చేసిన 60 శాతంమంది ప్రజల తరపున వారు సమైక్యంగా పనిచేస్తున్నారు.

ఎన్నో ప్రత్యేక విషయాలు సున్నప్పటికీ కొన్ని సూత్రాలను రాజ్యాంగ సూత్రాలను సుస్థానితం చేయడానికై వారు ఈ ప్రత్యేక సమస్యపై కలిసి పనిచేస్తున్నారు.

కాంగ్రెస్‌కూడ తాను కూర్చున్న కొంత దిగివచ్చి ఈ రెండు ఉన్నత పదవుల విషయాలలో ఏకాభిప్రాయాన్ని రూపొందించడానికై ప్రతిపక్షాలతో సహకరించివుండే అని సంతోషించి వుండేవి.

ఇప్పుడు ప్రజల సమస్యతికి అనుగుణంగాను, జాతీయ దృక్పథంతోను ప్రజా ప్రతినిధులు ఈ సమస్యపై తమ తీర్పు చెప్పవలసివుంది.

ప్రతి పక్ష పార్టీలు ప్రతిపాదించిన శ్రీ కోకా సుబ్బారావును ప్రొఫెసర్ హుమాయిన్‌ను మన అందరి అండదండలతో అభ్యర్థుల నే విషయంలో ఎట్టి సందేహంలేదు.

తన్న మా నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ కొందరు తెస్తున్న వాదనలు అసందర్భ సమయనవి. మేము న్యాయమూర్తి పదవికో, లేక ప్రధానమంత్రి పదవికో అభ్యర్థిని నిర్ణయించడంలేదు. రాజ్యాంగబద్ధ రాష్ట్రపతి పదవికి ఒక ఇండిపెండెంటును అభ్యర్థిగా నిర్ణయించాము.

రాష్ట్రపతి స్థానం

మన రాజ్యాంగ వ్యవస్థలో ఆయన స్థానం ప్రధానంగా బ్రిటన్‌లో రాజుగారి స్థానమే. అయితే రాష్ట్రపతి తన నైతిక అధికారాన్ని ఉపయోగించాలి ప్రజల ప్రయోజనాలను సరింత జాగ్రత్తగా గుర్తించి, తన పదవిని నిర్వహించాలి. ఆయన బ్రిటిష్ రాజులాగా వంశపారంపర్యగా హక్కువల్లకాక, ఎన్నికల ద్వారా (అని ఎరోకంగా జరిగినా) పదవిని అధిష్ఠిస్తున్నారు.

శ్రీ సుబ్బారావు రాష్ట్రపతి పదవికి ఎన్నికయితే అది నియంతృత్వానికో లేక తప్పుల్లుమైనదానికో దారి తీస్తుందని కొందరు గాభరా పుట్టిస్తున్నారు. మరికొందరు సుబ్బారావు స్వతంత్రవాది పనిషి అని అంటున్నారు. కమ్యూనిస్టులు ఇతర వామపక్ష పార్టీలవారు స్వతంత్రవాది కోకా పట్టుకొని పోతున్నారని నిందిస్తున్నారు.

కమ్యూనిస్టులు మనానికి తమ నాయకుడుగా చేయగోరుకొన్నారని కొందరు కాంగ్రెసువారు. వి. బి. లు ఎత్తిచూపుతున్నారు.

ఇదంతా చిత్తాపాటే వాగుడు. మన పార్లమెంటు అత్యాత్మ చేసుకోదలచుకుంటే తప్ప, ఎవ్వరు పనిచేతైనా నియంత్రణం చుట్టలేదు. ఇలాంటి బూచిబుచ్చా చెబితే దేవర గొడ్డేవారికి పని ప్రజలపై ఏ హక్కుతుందో విశ్వాసమున్నట్లు కనిపించదు. ఎన్నికలలో కాంగ్రెసును పిటీ సమ్మచేసిన ప్రజాస్థితి మైన ప్రజాపక్షాలను గూర్చి వారు అన్యాయే మరచిపోతున్నట్టుంది. ఏ పార్టీతోనూ తనకు సంబంధంలేదని శ్రీ సుబ్బారావు పలుమార్లు స్పష్టం చేసినప్పటికీ అయనకు అపార్టీముద్ర వేయడం అన్యాయం. అక్రమం.

స్వతంత్రపార్టీ తోకబట్టుకొని పోతున్నారని మాపై ఆరోపణలు చేసే వీరే కాంగ్రెసు నాయకులు ప్రతిపక్షాలకు చేసిన అవమానాన్ని దిగమింగి కాంగ్రెసు అభ్యర్థులకు ఓటు చేయవలసిందిగా కోరడం గమనార్హం. అభ్యర్థనవాస్తు ఇటువంటి చాకచాలు ప్రచారానికి ప్రతిపక్షాలు, ప్రజలు మోసపోవడం లేదు.

శ్రీ సుబ్బారావును బలపరుస్తున్న ప్రతిపక్షాలలోనుడే మరొక పార్టీని అనుసరించడం లేదు. కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా ఓటు చేసిన 60 శాతంమంది ప్రజల తరపున వారు సమైక్యంగా పనిచేస్తున్నారు.

ఎన్నో ప్రత్యేక విషయాలు సున్నప్పటికీ కొన్ని సూత్రాలను రాజ్యాంగ సూత్రాలను సుస్థానితం చేయడానికై వారు ఈ ప్రత్యేక సమస్యపై కలిసి పనిచేస్తున్నారు.

కాంగ్రెస్‌కూడ తాను కూర్చున్న కొంత దిగివచ్చి ఈ రెండు ఉన్నత పదవుల విషయాలలో ఏకాభిప్రాయాన్ని రూపొందించడానికై ప్రతిపక్షాలతో సహకరించివుండే అని సంతోషించి వుండేవి.

ఇప్పుడు ప్రజల సమస్యతికి అనుగుణంగాను, జాతీయ దృక్పథంతోను ప్రజా ప్రతినిధులు ఈ సమస్యపై తమ తీర్పు చెప్పవలసివుంది.

ప్రతి పక్ష పార్టీలు ప్రతిపాదించిన శ్రీ కోకా సుబ్బారావును ప్రొఫెసర్ హుమాయిన్‌ను మన అందరి అండదండలతో అభ్యర్థుల నే విషయంలో ఎట్టి సందేహంలేదు.

రాజధానిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయోద్యోగ సంఘాల నాటక పోటీలు

హైదరాబాద్ ఏప్రిల్ 27

హైదరాబాదులోని కేంద్రరాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాల నాటకల పోటీలు ఏప్రిల్ 17, 18, 20, 21 తేదీలలో రవీంద్ర భారతిలో ఎకౌంటెంట్ జనరల్ ఆఫీసులోని తెలుగు నాటక సమితి ఆధ్వర్యంలో సంస్థ పదియవ వార్షికోత్సవ సందర్భమున జరిగినవి. ఈ పోటీలలో 18 నాటికలు ప్రదర్శింపబడినవి.

నాలుగు రోజులు జరిగిన ఈ కార్యక్రమానకు ఎకౌంటెంట్ జనరల్ శ్రీ పి. ఆర్. కాశే అధ్యక్షత వహించారు. తెలుగు నాటక సమితి అధ్యక్షులు శ్రీ యం. హనుమంతరావు అతిథులను, పోటీలలో పాల్గొనిన వారికి స్వాగతం చెప్పారు. సమితి కార్యదర్శి శ్రీ యం. వి. రమణ నివేదికను సమర్పిస్తూ ఈనాడు ఈ నాటికల పోటీలలో ఇంట నగరాలలోని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాలు పాల్గొనడం ఒక విశేషమన్నారు. ఈ పోటీల సందర్శనానికి సమితి పెట్టుపరించిన సంస్మరణ సంచికను రాష్ట్ర రెవిన్యూ మంత్రి శ్రీ వి. బి. రాజు ఆవిష్కరిస్తూ రేపటి సహనటులకు నేటి బాత్రాహక నాటకరంగం తొలిమెట్టు అని, అటి బాత్రాహక నటులకు తెలుగు నాటక సమితి ఇస్తున్న ప్రోత్సాహం గుర్తించదగిన ప్రశంసించారు. నాటకల పోటీల ప్రారంభోత్సవం జరిపిన శ్రీ అర్కిసేని నాగేశ్వరరావు. అతిథిగా విచ్చేసిన శ్రీ గుమ్మడి వెంకటేశ్వరరావు కాలుతూనే సినిమారంగంలో వున్నప్పటికీ, తమ ఈ పితికి కారణమైన బాత్రాహక నాటక రంగం పేరి ఎప్పటికీ కృతజ్ఞతలు గావుంటానని తెలిపారు. మొదటిరోజు ఎకౌంటెంట్ జనరల్ ఆఫీసు రిక్రియేషన్ క్లబ్ వారిచే శ్రీ గొల్లపూడి మారుతీరావు రచించిన 'రెండు రెళ్ళు' మెలోహాన్స్ రిక్రియేషన్ క్లబ్ వారిచే శ్రీ యోగి యజ్ఞనారాయణ రచించిన 'కాలకేళి' డైరెక్టర్ ఆఫ్ మెడికల్ సర్వీసెస్ రిక్రియేషన్ క్లబ్ వారిచే శ్రీ అనిమిష రచించిన 'మంచు తెర' ఎయిర్ ఫోర్సు రిక్రియేషన్ క్లబ్ వారిచే రాష్ట్ర శ్రీ రచించిన 'మానవులు' నాటికలు ప్రదర్శింపబడినవి.

రెండవరోజు కార్యక్రమాన్ని ప్రఖ్యాత సినీ దర్శకులు శ్రీ బి. ఎన్. రెడ్డి, సినీ నటులు శ్రీ హరనాథ్ అతిథులుగా విచ్చేశారు. బాత్రాహక నాటకాలను ప్రోత్సహించవలసిన అవశ్యకతను గూర్చి శ్రీ రెడ్డి మాట్లాడారు. అనాడు ఆంధ్రప్రదేశ్ సెక్రటేరియట్ కల్చరల్ ఎసోసియేషన్ వారిచే శ్రీ దివిసీమ రచించిన 'అతిథి' ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ రిక్రియేషన్ క్లబ్ వారిచే ఎస్. ఆర్. నంది రచించిన 'వానవెలిసిందే' చీఫ్ ఇంజనీర్ లోకల్ ఎడ్మినిస్ట్రేషన్ అండ్ రిపబ్లిక్ హెల్త్ వారిచే శ్రీ కొర్రపాటి గంగాధరరావు రచించిన 'కళాకార్', రిజినల్ ప్రావిడెంట్ ఫండ్ కమిషనర్ ఆఫీస్ రిక్రియేషన్ క్లబ్ వారిచే శ్రీ ఆదివిష్ణు రచించిన "అరుణ రాణి". ఆకాశవాణి రిక్రియేషన్ క్లబ్‌వారిచే శ్రీ యర్రనేని చంద్రమౌళి రచించిన "న్యాయం-పట్టం". నాటికలు ప్రదర్శింపబడినవి.

మూడవ రోజు కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ సమాచార శాఖామంత్రి శ్రీ కొండా లక్ష్మణ్. వలసచిత్ర నిర్మాతలు శ్రీ తమ్మారెడ్డి కృష్ణమూర్తి విచ్చేసి తెలుగు నాటక సమితి నాటకకళకు ఇస్తున్న ప్రోత్సాహాన్ని కొనియాడారు. తరువాత ఎల్. ఐ. సి. రిక్రియేషన్ క్లబ్ వారిచే శ్రీ అవిష్కృతమైన 'మంచుతెర', స్టేట్ బ్యాంకు ఆఫ్ హైదరాబాద్ వారిచే శ్రీ ఆర్. వి. ఎస్. రామస్వామిచే వ్రాయబడిన 'పరాజితులు' ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వారిచే అంగర సూర్యారావు వ్రాసిన 'ఎవరో పిలిచారు' నేషనల్ బాంబుల్ సర్వీసు వారిచే శ్రీ పోలంకి యజ్ఞనారాయణ వ్రాసిన 'ప్రదర్శనము', సర్వే ఆఫ్ ఇండియా డైరెక్టరేట్ వారిచే శ్రీ పి. ఆర్. అందే వ్రాసిన 'సాలభంజిక' నాటికలు ప్రదర్శింపబడ్డాయి.

ఇవాంతి ప్రధానంచేస్తూ రాష్ట్ర పీటి సాధనలు శాఖామాత్యులు శ్రీ పీలం పద్మారెడ్డి ప్రసంగిస్తూ ఇటు ఉద్యోగధర్మాన్ని నిర్వర్తిస్తూ అటు కళనేవ చేయడం పూర్వజన్మ సుకృతం అని, దానిని పరంగా పొందిన వారి జీవితం ధన్యమైనదనీ. ఇటువంటి కళాసేవచేసే ప్రతిసంస్థలూ ఇలాగే కలిగా ప్రోత్సహింపబ

వ్యవసాయ కార్మిక మహాసభ సన్నాహాలు త్వరితగతిని పూర్తిచేయండి

ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి నిర్ణయాలు అమలుకు జిల్లా తాలూకా సభ్యులు ప్రత్యక్ష నాయకత్వం వహించాల్సిన ఆవశ్యకత

ఏప్రిల్ 2 నుండి 6 వరకు హైదరాబాద్‌లో ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి సమావేశం జరిగినది. ఆ సమావేశంలో ఎన్నికల సమీక్ష మొదలగు నివేదికలపై చర్చ ముగిసిన తరువాత వార్షిక తీరుకొని పని చేయవలసిన కర్తవ్యాలపై నిర్ణయాలు జరిగాయి. అయితే వెంటనే పార్టీ పిలుపునిచ్చినా ఒకేరాష్ట్ర కేంద్రీకరించి పనిచేయుటంతాధ్యకాదు. అందువలన అత్యవసరమైన పార్టి నిర్మాణము అందులో ముఖ్యంగా శాఖ నిర్మాణము. వ్యవసాయ కార్మిక రంగము పైన పార్టీ అంతా తక్షణం కేంద్రీకరించి పనిచేయాలని నిర్ణయించబడినది. అంతేగాక నాయకత్వం కార్మికసమూలో పాల్గొని ప్రత్యక్షనాయకత్వం వహించి నడుపాలని కూడా రాష్ట్రసమితి నిర్ణయించినది.

సమావేశంజరిగి ఈ నాటికి సుమారు ఒక నెల అయినది, ఈ నెలలో పని రాష్ట్రసమితి ఈ తక్షణ నిర్ణయాలను, ప్రత్యక్ష నాయకత్వము వహించి, ఎంతవరకు మనము అమలు జరిపాము?

ఇంతవరకు అందిన సమాచారాన్నిబట్టి చాలావరకు జిల్లా సమితి సమావేశాలు జరిగాయి. ఆ సమావేశాలలో రాష్ట్ర సమితి నిర్ణయాలను అమలు జరుపటానికి కార్యక్రమాలు తీసుకున్నారు. ఉత్సాహ వాతావరణంలోనే సమావేశాలు జరిగాయి.

ప్రత్యక్షనాయకత్వము

తర్వాత తాలూకా సమితి సమావేశాలు. ఆ తర్వాత జిల్లాకు సమావేశాలు పోరజీలోనే కార్యక్రమము జరుగుతున్నట్లు కన్పిస్తున్నది. ఇంతవరకు రాష్ట్రస్థాయిలో సగానికి తక్కువగానే తాలూకా సమితి సమావేశాలు జరిగినట్టుగాలే కనబడుతున్నవి. అయితే వెంటనే పార్టీ పిలుపునిచ్చినా ఒకేరాష్ట్ర కేంద్రీకరించి పనిచేయుటంతాధ్యకాదు. అందువలన అత్యవసరమైన పార్టి నిర్మాణము అందులో ముఖ్యంగా శాఖ నిర్మాణము. వ్యవసాయ కార్మిక రంగము పైన పార్టీ అంతా తక్షణం కేంద్రీకరించి పనిచేయాలని నిర్ణయించబడినది. అంతేగాక నాయకత్వం కార్మికసమూలో పాల్గొని ప్రత్యక్షనాయకత్వం వహించి నడుపాలని కూడా రాష్ట్రసమితి నిర్ణయించినది.

సమావేశాలు జరిగి ఈ నాటికి ఒక నెల అయినది, ఈ నెలలో పని రాష్ట్రసమితి ఈ తక్షణ నిర్ణయాలను, ప్రత్యక్ష నాయకత్వము వహించి, ఎంతవరకు మనము అమలు జరిపాము?

ఇంతవరకు అందిన సమాచారాన్నిబట్టి చాలావరకు జిల్లా సమితి సమావేశాలు జరిగాయి. ఆ సమావేశాలలో రాష్ట్ర సమితి నిర్ణయాలను అమలు జరుపటానికి కార్యక్రమాలు తీసుకున్నారు. ఉత్సాహ వాతావరణంలోనే సమావేశాలు జరిగాయి.

ప్రత్యక్షనాయకత్వము

తర్వాత తాలూకా సమితి సమావేశాలు. ఆ తర్వాత జిల్లాకు సమావేశాలు పోరజీలోనే కార్యక్రమము జరుగుతున్నట్లు కన్పిస్తున్నది. ఇంతవరకు రాష్ట్రస్థాయిలో సగానికి తక్కువగానే తాలూకా సమితి సమావేశాలు జరిగినట్టుగానే జిల్లా సమితి సమావేశాలు అనేక వ్యవసాయకార్మిక సభ్యత్వాన్ని చేర్పించటం, వారి తక్షణ సమస్యలపై ప్రచారాన్ని సాగించటము యింతవరకు రాష్ట్ర, జిల్లా నాయకత్వాల పనివిధానములో చాలా తక్కువగా నున్నది.

పార్టీయంత్రాన్ని కదలించటము, నేరుగా వెళ్ళి గ్రామస్థాయిలో ప్రత్యక్ష నాయకత్వము వహించి పనిచేయుటం అనే రెండు కర్తవ్యాలు ఒకదానికొకటి పోటీగాదు. సరిగదా ఒకదానికొకటి పుష్టిని, బలాన్ని కలుగజేస్తాయి.

అందరు కేంద్రీకరించాలి

అంటేగాదు. ఏ కొద్దిమందో ప్రత్యేక కార్యక్రమాలుపుండే కామ్రేడ్సు తప్ప తక్కిన అన్ని రంగాల్లో పని చేసే కామ్రేడ్సు అంతా ప్రస్తుత ప్రత్యేక పరిస్థితులవలన వ్యవసాయ కార్మికరంగముపై కేంద్రీకరించి పనిచేయాలని. ప్రదేశ్ మహాసభను జయప్రదం చేయుటకు తీవ్రకృషి చేయాలనికూడా నొక్కివక్కాణించింది.

యిదివరకు కామ్రేడ్స్ వ్యవసాయ కూలీ పనులలోకెళ్ళి సభ్యత్వాన్ని చేర్పించినప్పుడు అవస్థలులోపున్న యువతోకలు సమస్యలను ప్రత్యక్షంగానాని అర్థము చేసుకోటానికి తక్కువని అవకాశం లభిస్తుంది.

మహిళా కామ్రేడ్సు వ్యవసాయ కార్మిక మహిళా సమస్యలను తక్కువగా తెలుసుకోగలుగుతారు.

రైతు రంగములో పనిచేసే కామ్రేడ్సు కూలిరైతు బక్కరైతు మొదలగు అతి ముఖ్య సమస్యలను స్పష్టంగా అర్థముచేసుకోవచ్చు

గ్రామీణ ప్రజలను సమీకరించటానికి పొరవతో కార్మిక వర్గము సమయము రాలని మన కార్యక్రమము స్పష్టం చేసింది అంచేత కార్మిక నాయకులను గ్రామీణ ప్రజలను అర్థము చేసుకోటానికి అవకాశము లభిస్తుందికదా?

అందరు కలసి పనిచేసినట్లుగా వ్యవసాయం కార్మిక రంగానికి పూర్తి రాయటమే గాక మొత్తము ఉద్యమం సమస్యలు అర్థము చేసుకోటానికి తోడ్పడుతుంది.

మొత్తము మనవాళ్ళు. జిల్లా సమితుల సభ్యులు 500 పైగానే ఎంటారు.

వీరంతా ఇతర యిబ్బందులు లేకుండా వున్నప్పటికి ఈ నెలలో కనీసము రెండు గ్రామాలకు పోవటానికి సాధ్యమవుతాయా? అలాచేస్తే కనీసము వెయ్యి గ్రామాలలో పార్టీ సభ్యత్వ రుసుము వసూలు, వ్యవసాయ కార్మిక సంఘ సభ్యత్వాన్ని చేర్పి పటము. వారి సమస్యలపై పోరాటం లేదా గ్రామ సమస్యలపైనుండి కార్యక్రమాన్ని అమలుజరుపటానికి అవకాశం కలిగేదికదా! మరియు తమరికు వెయ్యి గ్రామాలలో ఏమి జరిగిందా అంటే లేదనే సమాధానమే చెప్పవచ్చు!

మహాసభ గుంటూరులో

ప్రదేశ్ మహాసభ గుంటూరులో జరుపటానికి నిర్ణయం జరిగినది. 13 వందలకు పైగా ప్రతినిధులు, ప్రేక్షకులు హాజరవుతారు. ఎన్నో ఎన్నో ప్రశ్నలు చర్చించవలసి వుంటాయి. అన్ని జిల్లాలలో పాటు సమస్యలను చేర్చుకొనాలి. ప్రతినిధులు ఎంతో ఉత్సాహంతోనూ వస్తారు. ఈ మహాసభను ఎక్కువగా చాలా తక్కువగా అయినా ధైర్యముతో ఆ సమితి అంగీకరించి సందుకు ఏర్పాటు చేసినది నాలు.

మహాసభ సన్నాహక సంఘం

ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సన్నాహక సంఘము 27 మంది సభ్యులున్నారు దీని సమావేశము సరిగ్గా జయప్రదము చేయుటకు అనేక నిర్ణయాలు చేశారు. ఈ కామ్రేడ్సు ప్రధానంగా యీ రంగానికే బాధ్యత వహించే వారు కాన దీనిని అన్ని విధాల మన ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సభ సభ్యులు అన్నివిధాల జయప్రదము చేయగలము.

తక్షణం కదలాలి

మహాసభ ఇంకా సరిగా 10 రోజులే వున్నది ఈ పనిరోజులలో పార్టి అంతా కలసి పనిచేస్తేనేతప్ప మహాసభ జయప్రదముగాదు అలా కలసికట్టుగా జయప్రదము చేయుటలో శక్తి మన వారి పన్నది. ఏమీ తయారు సందేహములేదు

శ్రీ గుజ్జుల ఎల్లమందా రెడ్డి
[ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శివర్గ సభ్యులు]

జయప్రదము చేయవలసిన ప్రత్యేక బాధ్యత వీరిమీద పున్నది చెప్పనక్కరలేదు

వెంటనే సభ్యత్వము చేర్పించాలని, తక్షణ సమస్యలపై ప్రచారాన్ని సాగించాలని, మహాసభను కావలసిన రిపోర్టులు ప్రత్యేక వ్యాసాలు, సమావారాన్ని ఏప్రిల్ 21వ తేదీలోపల ప్రదేశ్ ఆఫీసుకు పంపాలని లోగడ నిర్ణయాలు తీసుకోవడం జరిగింది.

కాని ఎన్ని గ్రామాలకు వెళ్ళారు? ఎంత సభ్యత్వాన్ని చేర్పించారు? ఎన్ని సభలు జరిగాయి? అనే విషయాలపై వెంటనే సమాచారం పంపాలి.

రాష్ట్రసమితి నిర్ణయాన్ని క్రమంగా వెంటనే అమలు జరగాలంటే పార్టీ నాయకత్వమేగాక పార్టీలోంతా తక్షణం కదలాలి, అప్పుడే ప్రస్తుతం ప్రత్యేక ప్రాముఖ్యతగల మన ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సభా సభ్యులు అన్నివిధాల జయప్రదము చేయగలము.

రాష్ట్రసమితి నిర్ణయాలను అమలుకు జిల్లా తాలూకా సభ్యులు ప్రత్యక్ష నాయకత్వం వహించాల్సిన ఆవశ్యకత

కార్మిక మంత్రి ఇంటి ఎదుట కార్మిక ప్రదర్శన

హెచ్.ఎం.టి లో మెజారిటీ యూనియన్ గుర్తింపునకై

హైదరాబాద్, మే 2

హెచ్. ఎం. టి. ఫ్యాక్టరీలో అత్యధిక కార్మికులకు ప్రాతినిధ్యం వహిస్తున్న హెచ్.ఎం.టి వర్కర్స్ అండ్ స్టాఫ్ యూనియన్‌ను గుర్తించవలసిందిగా డి మాండ్ చేస్తూ నిన్న ఇక్కడ 15 వందల మందికి పైగా హెచ్ ఎంటి కార్మికులు ఉద్యోగులు సెక్రటేరియట్ నుండి రాష్ట్ర కార్మిక మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ నివాస గృహంలోకి ఊరేగింపుగా వెళ్ళి విజ్ఞప్తి పత్రాన్ని సమర్పించారు.

సెంట్రల్ నిశలపుగా ప్రకటించాలని కోరుతూ మంత్రిగారికి విజ్ఞప్తి పత్రాన్ని సమర్పించారు.

హెచ్. ఎం. టి వర్కర్స్ అండ్ స్టాఫ్ యూనియన్ అధ్యక్షులు శ్రీ ఎస్. సత్యనారాయణరెడ్డి నాయకత్వాన యూనియన్ అధీన పరిధి ప్రతినిధివర్గం రాష్ట్ర కార్మిక మంత్రి కల్యాణ్‌ను, తమ యూనియన్ ఫ్యాక్టరీలోని అత్యధిక సంఖ్యాక కార్మికులకు ప్రాతినిధ్యం వహిస్తున్నదని, అయినప్పటికీ మేనేజ్‌మెంటు కొద్దిమందికి ప్రాతినిధ్యం వహించే ఒక యూనియన్‌ను గుర్తిస్తూ ఎవ్విధంగా చేయటం ప్రమాదకరమైనదని వివరించారు. ప్రభుత్వ ఉత్తర్వు ప్రకారం మే 1 వ నెలఖరు దినంగా ప్రకటించాలని కోరుతూ యూనియన్ ఏప్రిల్ 17 న లేఖ ద్వారా నివేదించినట్లు, మేనేజ్‌మెంటు మే 1 వ శలఖరు దినంగా ప్రకటించలేదని తెల్పారు.

కార్మిక మంత్రి ప్రదర్శనలను ఉద్దేశించి ప్రసంగిస్తూ, యూనియన్ గుర్తింపుకు సకల వర్గాల గైకొంటానని హామీ ఇచ్చారు. యూనియన్ గుర్తింపు విషయంలో మేనేజ్‌మెంటువారి కార్మికులవారి నివేదికలతోపాటు ప్రదర్శించేందుకు అనుమతించవలసిందిగా హామీ ఇచ్చారు.

ప్రభుత్వ ఆదేశం ప్రకారం మరో రోజు పనిచేసే షరతుపై మే 1 వ శలఖ దినంగా ప్రకటించవలసిందిగా మేనేజ్‌మెంటు నిరాకరించటం చాలా తీవ్ర విషయమని అన్నారు.

ఉమ్మడి మార్కెట్ సభ్యత్వానికై తిరిగి బ్రిటన్‌చే దరఖాస్తు

లండన్, మే 2

యూరోపియన్ ఉమ్మడి మార్కెట్టులో సభ్యత్వానికై బ్రిటన్ తిరిగి దరఖాస్తు పెట్టుకొంటుందని ప్రధాని హెరాల్డ్ విల్సన్ నేడు పార్లమెంటులో ప్రకటించారు. ఈ విషయంలో మంత్రివర్గం నిర్ణయం చేసిన కొద్ది గంటలకే ప్రధాని పార్లమెంటులో ప్రకటించారు.

రాష్ట్రాలకు నెలవారీ చక్కెర కోటా తగ్గించే పరిస్థితి

కేంద్రమంత్రి వెల్లడి

హైదరాబాద్, మే 2

దేశంలో వివిధ రాష్ట్రాలలో చక్కెర ఉత్పత్తులు బాగా పడిపోయిన కారణంగా పలువిధ రాష్ట్రాలకు ఇచ్చే నెలవారీ చక్కెర కోటాలను తగ్గించడం జరుగవచ్చని కేంద్ర ఆహార వ్యవసాయశాఖ స్టేట్ మంత్రి శ్రీ అన్నాసాహెబ్ షిండే నేడిక్కడ పత్రికా విలేకరులతో చెప్పారు.

ఆంధ్రప్రదేశ్‌లో చక్కెర ఉత్పత్తి బాగా పడిపోవటంపట్ల ఆయన తీవ్ర ఆందోళనను వ్యక్తం చేశారు.

ఆంధ్ర ప్రదేశ్‌లో హెచ్చు రాబడి నిచ్చే పంటలను సాగులోకి తెచ్చే కార్యక్రమాలను అమలు జరపనున్న దృష్ట్యా ప్రైజ్ జోన్ లెక్కలో గత సంవత్సరం ఇచ్చిన లక్ష 45 టన్నుల ఎరువుల కోటాను ఈ ఏడు లక్ష 82 వేల టన్నులకు పెంచామని ఆయన అన్నారు.

కేంద్ర మంత్రి శ్రీ షిండే అంతకు ముందు రాష్ట్ర వ్యవసాయ మంత్రి శ్రీ తిమ్మారెడ్డి, పశుసంవర్ధక మంత్రి శ్రీ గురుమూర్తి, ప్రణాళిక మంత్రి శ్రీ కె. వి. నారాయణరెడ్డి తోడు వ్యవసాయశాఖ అధికారులతోనూ చర్చలు జరిపారు. ఆంధ్ర వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రజ్ఞులతో కూడా ఆయన సంప్రదింపులు జరిపారు.

దేశంలో హెచ్చు రాబడి నిచ్చే పంటలను పండే కార్యక్రమాలకి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఆయన చెప్పారు. ఆంధ్ర ప్రదేశ్‌లో ఈ పథకాన్ని గత సంవత్సరం ప్రారంభించారని రాబడి పంటలలో 7 లక్షల 87 వేల ఎకరాలలోనూ, ఖరీఫ్‌పంట కాలంలో 3 లక్షల 80 వేల ఎకరాలలోనూ ఈ పథకాలు నిర్వహించబడ్డాయని చెప్పారు. మంచి ఫలితాలు వచ్చాయని, ఈ పథకాన్ని 87-88 సంవత్సరంలో 9 లక్షల ఎకరాల ఖరీఫ్ పంటకు, 9 లక్షల ఎకరాల రాబడి పంటకు వర్తింప జేయనున్నట్లు తెల్పారు. ఆంధ్రలో హెచ్చు రాబడినిచ్చే రకం పత్తి పంటను వరిలాగనే ప్రోత్సహించవలసి వుంటుందని, అయితే అవసరమైన మోతాదులో విత్తనాలు లభ్యంకావాలని చెప్పారు.

రాష్ట్రాలకి కేంద్రం సప్లయి చేసే ఎరువుల కోటా, దేశంలో లభ్యమయ్యే ఎరువుల మొత్తంపై ఆధారపడి వుంటుందని అన్నారు.

టీచర్ల రిట్రెంచ్ తగదని విజ్ఞప్తి

ముఖ్యమంత్రివద్దకు టీచర్ల యూనియన్ అధ్యక్షుని రాయబారం

హైదరాబాద్, మే 1

రాష్ట్ర టీచర్ల యూనియన్ అధ్యక్షులు శ్రీ వి. సత్యనారాయణరావు నిన్న ఇక్కడి రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిని కలుసుకొని రిట్రెంచ్‌మెంట్ నిలిపివేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

పాఠశాల వర్కర్లు తమ్మత విద్య, ఎడ్యుకేషన్ స్పెషలిస్టులు, రైతు కూలీలు రైతుకుటుంబాలు ఎలాంటి రక్షణలేకుండా పోయింది. ఎక్కువ గ్రామాలలో ఏమి జరిగిందా అంటే లేదనే సమాధానమే చెప్పవచ్చు!

మహాసభ గుంటూరులో

ప్రదేశ్ మహాసభ గుంటూరులో జరుపటానికి నిర్ణయం జరిగినది. 13 వందలకు పైగా ప్రతినిధులు, ప్రేక్షకులు హాజరవుతారు. ఎన్నో ఎన్నో ప్రశ్నలు చర్చించవలసి వుంటాయి. అన్ని జిల్లాలలో పాటు సమస్యలను చేర్చుకొనాలి. ప్రతినిధులు ఎంతో ఉత్సాహంతోనూ వస్తారు. ఈ మహాసభను ఎక్కువగా చాలా తక్కువగా.

మే 12 న ఢిల్లీలో రాష్ట్ర ఇరిగేషన్ మంత్రుల సమావేశం

న్యూఢిల్లీ, మే 2

రాష్ట్ర ఇరిగేషన్ మంత్రుల సమావేశాన్ని మే 12 వ తేదీన ఢిల్లీలో తిరువనంతపురం శ్రీ మోహన్ ధారియా ప్రారంభిస్తారు.

పులివెందుల తాలూకాలో తోటల రక్షణకు కృషి

శ్రీ ఈశ్వరరెడ్డి విజ్ఞప్తి

పులివెందుల, ఏప్రిల్ 29

వర్షాభావానికి గురైన కడపజిల్లా పులివెందుల తాలూకా తోటల రక్షణకు ప్రభుత్వం పూనుకోవాలని విజ్ఞప్తి చేస్తూ రాష్ట్ర వ్యవసాయమంత్రి శ్రీ తిమ్మారెడ్డికి, కమ్యూనిస్టు నాయకులు శ్రీ ఎ. ఈశ్వరరెడ్డి (ఎం.పి.) క్రింది విధంగా సందేశం పంపించారు.

"కడపజిల్లా పులివెందుల తాలూకా రాష్ట్రమంతటా నీటి కొరత ఏర్పడి పండ్ల తరవాత అనేక వ్యయ ప్రయాసలకు లోనై పెంచి పోషింపబడిన వేల యకరాల తీపి తోటలు తీవ్ర ప్రమాదమును ఎదుర్కొంటున్నవి. అంతరించి పోవుచున్నవి. దుష్ఫలితం కోరగుంది. పశువులకు, బలవంతులు లింగాల, బోరాల, ఇంకుడుగుంటల, లోతట్టుగల హిమపుంజల వగయిరా గ్రామాల్లోన మెట్టు ఉపకరాలను పైగా దీపిపెట్టు పెట్టబడినవి. వీటి పరిధిలో నామాన్ని బట్టిన దర ప్రమాణము యకరములు పదివేల పైగా యిలా ప్రయత్నము చేయుచు. అంతకు మొత్తము పదుల ఒక కోటి మానాయులు అవుతుంది కైతులు తమ సర్వస్వమూ కట్టి 50-60 అడుగులలోతు బావులు త్రవ్వినారు. అప్పులు ప్రత్యేకము శక్తిలేక సల్పిరోయినారు. జిల్లా అధికారు రైతులను ఏర్పడిన ఈ విపత్కర పరిస్థితిని సరిగా గ్రహించడతేగ అవసరమైన అర్థిక సహాయాన్ని, లోతుచేయుటకు అవసరమైన సరఫరాల సహాయాన్ని తగు సంతగా సరఫరాచేయుచు ఉపయోగపడినారు.

తత్ఫలితంగా పైన పేర్కొన్న గ్రామాల్లో కొన్ని వేలెత్తైనంలాగా ఎండిపోయినవి సరిగా కొన్ని వేలెత్తు నేటికీ బాగా సున్నవి, ఇదే పరిస్థితి ఇంచు మించుగా ఎమర్కొంటున్న గ్రామాలు ఈ తాలూకాలో ఇంకా అనేకం కలవు నిన్న, ఈరోజు నేను కొన్ని గ్రామాల్లో పర్యటించి పరిస్థితిని స్వయంగా పరిశీలించినాను. బావులు తోటలు చూచి రైతులతో సంప్రతించినాను తమ జీవిత సర్వస్వాన్ని దీనితోటలపై పెట్టుకొని వున్న రైతాంగము ఎటు దిక్కుతోచక ఆదోళనలో పున్నారు.

అధ్యక్షులు శ్రీ రాఘవేంద్రారెడ్డి తన ఉపన్యాసంలో 4 వ సాధారణ ఎన్నికల ఫలితాలను సమీక్షిస్తూ కాంగ్రెసుపార్టీ యొక్క వర్గ స్వభావాన్ని తక్కువగా విపులీకరించారు. మహాత్మాగాంధీ, పండితనెహ్రూ వల్లంటి మహాను భావుల నాయకత్వాన, త్యాగాల పునాదులపై ఏర్పడిన కాంగ్రెసు పార్టీ ప్రజల నాయకత్వాన, ఆశేష ప్రజల అండదండలతో అధికారానికి వచ్చిన కాంగ్రెసుపార్టీ 20 ఏండ్లు దేశాన్ని అణిచివున్నంగా పరిపాలించే అవకాశం లభించినదని కింత మోసంగా పరిపాలనయం పాలైందిగా అని ప్రశ్నించి, ఎంత గొప్ప నాయకులున్నా, ఎన్ని గొప్ప ఆదర్శాలు ప్రకటించినా కాంగ్రెసుపార్టీ పెట్టుబడిదార్ల వారిగాబట్టి దాని పాలనలో కోటీశ్వర్లుయింకా కోటీశ్వరులైనారని పేదల పేదరికాన్ని యింకా పెరిగిందని, ఈ విధంగా కాక మరో విధంగా జరగడం అసంభవమని అన్నారు. ఈ సంగతి కమ్యూనిస్టు పార్టీ ఎంతో కాలంగా కాంగ్రెసు మోసాన్ని తన దళలో పున్నప్పటికంటే చెబుతూ వచ్చింది, కాని, అనాలోచనాలంటి అర్థంచేసుకోలేకని, నిజానికి నమ్మలేకనున్నారు. ఆవరణలో అనుభవంద్వారా కాంగ్రెస్ ప్రభుత్వ దుష్పరిపాలనను అర్థం చేసుకొన్న ప్రజలు కొద్దిమంది కాంగ్రెసును తుడిచిపెట్టి ఇతర పార్టీలను గెలిపించడం జరిగినది, యీ విధంగా కాంగ్రెసు పతనం చారిత్రక విధిగా పరిణమించినదని వివరించారు.

రాష్ట్రాలపట్ల కేంద్రం శీతకన్ను

పార్లమెంటు సభ్యులు శ్రీ వై. ఈశ్వరరెడ్డి తమ ఉపన్యాసంలో కాంగ్రెసుపార్టీ చేతిలోవున్న ఢిల్లీ ప్రభుత్వం నిర్దేశాన్నిబట్టి ఏర్పడిన కాంగ్రెసేతర మంత్రివర్గాలకు అర్థిక విషయాల్లోనూ, ఆహారం సరఫరా విషయంలో కలిగిస్తున్న ప్రతిని దశలను వివరించి, ధనికవర్గాల ప్రయోజనాలను కాపాడటమే కార్యక్రమంగా పెట్టుకొన్న కేంద్ర ప్రభుత్వం తమ ప్రత్యేక ప్రయోజనాలకు కలిసివస్తున్న ఇచ్చయలను ప్రజలంతా కలిసివచ్చేటట్లు ప్రజాస్వామ్యపద్ధతుల ద్వారా కేంద్ర ప్రభుత్వ అక్రమపద్ధతులను సవాలంలో అరికట్టాలని ఉద్బోధించారు.

ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి సభ్యులు శ్రీ గజేంద్ర ఎల్లారెడ్డి ఎన్నికల్లో కాంగ్రెసు పార్టీ నాయకత్వం అవలంబించిన అనేక దుష్టపద్ధతులను ఉదాహరణలతో వివరించారు.

కాంగ్రెసుపార్టీ యీరోజు ఒక నిర్మాణయుక్తమైన పార్టీ స్వభావాన్ని పూర్తి కోలుపోయి, కర్పులతక్కెడగా తయారైనదని, పార్టీ నాయకత్వం జరుగుతున్న మహా పోట్లాటల్లో యిరుగి తేలుకున్నారని - పైగా అధికారం అందరినీ అనితి పరులుగా చేస్తుందని అంటూ పేరాంతరు పట్టిస్తున్నారని అన్నారు. ఆరాను మొత్తం భారతదేశానికి ఒక దేశగ కమ్యూనిస్టు ప్రభుత్వం అధికారంలోకి రావటానికి ప్రజాస్వామ్యపద్ధతిగా ఏర్పడితే కాంగ్రెసు ప్రభుత్వం అక్రమంగా దాన్ని అస్థిపరిచారని, తమిళనాడు రాష్ట్రంలో కాంగ్రెసు దీపం ఆరిపోయిందని అన్నారు. పచ్చ ఎన్నికల్లో కాంగ్రెసు పార్టీ మంత్రులంతా మాజీ మంత్రుల జాబితాలో చేరతారని అన్నారు.

రామలింగం సుప్రసిద్ధులు ప్రగల్భాలు పలికిన సంకీర్తనేద్ధి, తిమ్మారెడ్డి, వగైరా కాంగ్రెసు నాయకులు ఆ పేరుతో కాంగ్రెసు పుట్టాలని పనుపులు మాత్రం సంపాదించుకున్నారు. మోసం నిరాకరణం వాళ్ళు చేసినారు మాత్రమేనని చెప్పారు. కడప జిల్లాలో శాశ్వతంగా కడప్పా కాలాలుండని మళ్ళీ చేసే గుండెలు. పులివెందుల కాల్వ వగైరా ప్రాజెక్టులు యింకా కాగితంపైనే నిద్రపోతున్నాయన్నారు.

కమ్యూనిస్టు తత్వం ఎంతో బలంగా వుంది. ఎన్నో పోరాటాల్లో, అనేక త్యాగాలు చేసిన ఆంధ్ర దేశంలో ఇప్పటి కాంగ్రెసు అధికారంలోకి రావటానికి ప్రజాస్వామ్యం ఎత్తుకడంలో యిచ్చిన చీలిక లేనని, ఇంకా చాలా మంది ప్రజలు కాంగ్రెసు పార్టీ నాయకత్వం అవలంబించిన అనేక దుష్టపద్ధతులను ఉదాహరణలతో వివరించారు.

కాంగ్రెసుపార్టీ యీరోజు ఒక నిర్మాణయుక్తమైన పార్టీ స్వభావాన్ని పూర్తి కోలుపోయి, కర్పులతక్కెడగా తయారైనదని, పార్టీ నాయకత్వం జరుగుతున్న మహా పోట్లాటల్లో యిరుగి తేలుకున్నారని - పైగా అధికారం అందరినీ అనితి పరులుగా చేస్తుందని అంటూ పేరాంతరు పట్టిస్తున్నారని అన్నారు. ఆరాను మొత్తం భారతదేశానికి ఒక దేశగ కమ్యూనిస్టు ప్రభుత్వం అధికారంలోకి రావటానికి ప్రజాస్వామ్యపద్ధతిగా ఏర్పడితే కాంగ్రెసు ప్రభుత్వం అక్రమంగా దాన్ని అస్థిపరిచారని, తమిళనాడు రాష్ట్రంలో కాంగ్రెసు దీపం ఆరిపోయిందని అన్నారు. పచ్చ ఎన్నికల్లో కాంగ్రెసు పార్టీ మంత్రులంతా మాజీ మంత్రుల జాబితాలో చేరతారని అన్నారు.

రామలింగం సుప్రసిద్ధులు ప్రగల్భాలు పలికిన సంకీర్తనేద్ధి, తిమ్మారెడ్డి, వగైరా కాంగ్రెసు నాయకులు ఆ పేరుతో కాంగ్రెసు పుట్టాలని పనుపులు మాత్రం సంపాదించుకున్నారు. మోసం నిరాకరణం వాళ్ళు చేసినారు మాత్రమేనని చెప్పారు. కడప జిల్లాలో శాశ్వతంగా కడప్పా కాలాలుండని మళ్ళీ చేసే గుండెలు. పులివెందుల కాల్వ వగైరా ప్రాజెక్టులు యింకా కాగితంపైనే నిద్రపోతున్నాయన్నారు.

కమ్యూనిస్టు తత్వం ఎంతో బలంగా వుంది. ఎన్నో పోరాటాల్లో, అనేక త్యాగాలు చేసిన ఆంధ్ర దేశంలో ఇప్పటి కాంగ్రెసు అధికారంలోకి రావటానికి ప్రజాస్వామ్యం ఎత్తుకడంలో యిచ్చిన చీలిక లేనని, ప్రస్తుత పరిస్థితుల్లో కాంగ్రెసు పతనం చారిత్రకమైన విధి

పదివేలమంది హాజరైన ముద్దనూరు సభలో రాచమల్లు రామచంద్రారెడ్డి వివరణ

ముద్దనూరు, మే 1

ప్రస్తుత పరిస్థితుల్లో కాంగ్రెస్ పతనం ఒక చారిత్రకమైన విధియని కథా రచయిత, విమర్శకులు, కడపజిల్లా కమ్యూనిస్టు సమితి కార్యవర్గ సభ్యులు అయిన శ్రీ రాచమల్లు రామచంద్రారెడ్డి, పదివేల మంది హాజరైన ముద్దనూరు సభలో వివరించారు

కడపజిల్లా కమ్యూనిస్టు ప్రచారయాత్ర సందర్భంగా జిల్లా అంతటా జరుగుతున్న బహిరంగసభల్లో విన్న జనులనుగూడి తాలూకా ముద్దనూరులో 10 000 మందితో నొప్పు బహిరంగసభ జరిగింది. సుమారు 30 గ్రామాల ప్రజలు ఎర్రజెండాలతో తండాలుగా తరలివచ్చారు. తండోప తండాలుగా తరలివచ్చారు. పరిసర గ్రామాల ప్రజలు ఎర్రజెండాలతో, తప్పెట్లతో పూనకంవచ్చినట్లు వచ్చారు. ఎన్నికల కోలాహలం అణగిపోయిన తర్వాత పెద్దగా ప్రచారం నాగలేకపోయినా కర్షకులు విన్నవారు హాజరయినారు.

సుప్రసిద్ధ కథారచయిత, విమర్శకులు జిల్లా కమ్యూనిస్టుసమితి కార్యవర్గసభ్యులైన శ్రీ రాచమల్లు రామచంద్రారెడ్డి సభకు అధ్యక్షత వహించారు. పొలిటిబ్యూరో సభ్యులు శ్రీ వై. ఈశ్వరరెడ్డి. జిల్లా కమ్యూనిస్టు నాయకులు శ్రీ సి. లక్ష్మీరెడ్డి, రాష్ట్ర కమ్యూనిస్టునాయకులు శ్రీ గజ్జెల పిల్లారెడ్డిగార్లు వేదిక నలంకరించారు.

అధ్యక్షులు శ్రీ రాఘవేంద్రారెడ్డి తన ఉపన్యాసంలో 4 వ సాధారణ ఎన్నికల ఫలితాలను సమీక్షిస్తూ కాంగ్రెసుపార్టీ యొక్క వర్గ స్వభావాన్ని తక్కువగా విపులీకరించారు. మహాత్మాగాంధీ, పండితనెహ్రూ వల్లంటి మహాను భావుల నాయకత్వాన, త్యాగాల పునాదులపై ఏర్పడిన కాంగ్రెసు పార్టీ ప్రజల నాయకత్వాన, ఆశేష ప్రజల అండదండలతో అధికారానికి వచ్చిన కాంగ్రెసుపార్టీ 20 ఏండ్లు దేశాన్ని అణిచివున్నంగా పరిపాలించే అవకాశం లభించినదని కింత మోసంగా పరిపాలనయం పాలైందిగా అని ప్రశ్నించి, ఎంత గొప్ప నాయకులున్నా, ఎన్ని గొప్ప ఆదర్శాలు ప్రకటించినా కాంగ్రెసుపార్టీ పెట్టుబడిదార్ల వారిగాబట్టి దాని పాలనలో కోటీశ్వర్లుయింకా కోటీశ్వరులైనారని పేదల పేదరిద్రతారం యింకా పెరిగిందని, ఈ విధంగా కాక మరో విధంగా జరగడం అసంభవమని అన్నారు. ఈ సంగతి కమ్యూనిస్టు పార్టీ ఎంతో కాలంగా కాంగ్రెసు మోసాన్ని తన దళలో పున్నప్పటికంటే చెబుతూ వచ్చింది, కాని, అనాలోచనాలంటి అర్థంచేసుకోలేకని, నిజానికి నమ్మలేకనున్నారు. ఆవరణలో అనుభవంద్వారా కాంగ్రెస్ ప్రభుత్వ దుష్పరిపాలనను అర్థం చేసుకొన్న ప్రజలు కొద్దిమంది కాంగ్రెసును తుడిచిపెట్టి ఇతర పార్టీలను గెలిపించడం జరిగినది, యీ విధంగా కాంగ్రెసు పతనం చారిత్రక విధిగా పరిణమించినదని వివరించారు.

రాష్ట్రాలపట్ల కేంద్రం శీతకన్ను

పార్లమెంటు సభ్యులు శ్రీ వై. ఈశ్వరరెడ్డి తమ ఉపన్యాసంలో కాంగ్రెసుపార్టీ చేతిలోవున్న ఢిల్లీ ప్రభుత్వం నిర్దేశాన్నిబట్టి ఏర్పడిన కాంగ్రెసేతర మంత్రివర్గాలకు అర్థిక విషయాల్లోనూ, ఆహారం సరఫరా విషయంలో కలిగిస్తున్న ప్రతిని దశలను వివరించి, ధనికవర్గాల ప్రయోజనాలను కాపాడటమే కార్యక్రమంగా పెట్టుకొన్న కేంద్ర ప్రభుత్వం తమ ప్రత్యేక ప్రయోజనాలకు కలిసివస్తున్న ఇచ్చయలను ప్రజలంతా కలిసివచ్చేటట్లు ప్రజాస్వామ్య పద్ధతుల ద్వారా కేంద్ర ప్రభుత్వ అక్రమపద్ధతులను సవాలంలో అరికట్టాలని ఉద్బోధించారు.

ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి సభ్యులు శ్రీ గజేంద్ర ఎల్లారెడ్డి ఎన్నికల్లో కాంగ్రెసు పార్టీ నాయకత్వం అవలంబించిన అనేక దుష్టపద్ధతులను ఉదాహరణలతో వివరించారు.

కాంగ్రెసుపార్టీ యీరోజు

శ్రీకోకా సుబ్బారావుకు డి. ఎమ్. కె. సమర్థన

సంభవమని శ్రీ అన్నాదురై సూచన: కాంగ్రెసు వర్గాలలో కంగారు

కోయంబత్తూరు, మే 2

రాష్ట్రపతి పదవికి మే 8 నాటికే ఎన్నికలో డి. ఎమ్ కె. ప్రతిపక్షాల అభ్యర్థి శ్రీ కోకా సుబ్బారావును బలపరిచే అవకాశం కలదని సుప్రసిద్ధ ముఖ్యమంత్రి శ్రీ అన్నాదురై నేడిక్కడ సన్నిహితవిలేకరులతో ముచ్చటిస్తూ వెల్లడించారు.

శ్రీ కోకా సుబ్బారావును అభ్యర్థిగా నిర్ణయించిన పార్టీలలో డి ఎమ్ కె. కూడా కలదని, డి. ఎమ్. కె. పార్లమెంటరీ, శాసనసభ పక్ష సంయుక్త సమావేశం రేపు జరుగుతుందని, ఆ సమావేశంలో తుది నిర్ణయం చేస్తామని ఆయన వివరించారు.

జనసంఘ నాయకుని అంచనా

కాంగ్రెసులో బలమైన వర్గం రాష్ట్రపతి ఎన్నిక విషయంలో శ్రీ కోకా సుబ్బారావుకు వోటుచేసే అవకాశం కలదని, కనుక నిజమైన అవకాశం శ్రీ సుబ్బారావుకే ఎక్కువగా వున్నదని జనసంఘ నాయకులు శ్రీ బలరాజ్ మధోక్ నేడు ఢిల్లీలో ప్రకటించారు.

యు. పి. కాంగ్రెసు కార్యవర్గి ఆందోళన

రాష్ట్రపతి ఎన్నికలో ప్రతిపక్షాలు కాంగ్రెసుపై మరొక దెబ్బతీసే ప్రమాదం కలదని ఉత్తరప్రదేశ్ కాంగ్రెస్ సంఘ ప్రధాన కార్యవర్గి శ్రీ గోవిందసాహా నేడు లక్నోలో జరిగిన పత్రికా గోష్ఠిలో హెచ్చరించారు.

రాష్ట్రపతి ఎన్నికలో కేంద్రంలో కాంగ్రెసు ప్రభుత్వం తుస్సుకూలి పోతుందని ప్రతిపక్షాల మిత్రమ ప్రభుత్వం విధిగా ఏర్పడుతుందని చిత్రిస్తూ ప్రతిపక్షాలనేడుతో సాగిస్తున్న ప్రచార ప్రభావాన్ని కాంగ్రెసువాదులు తక్కువ అంచనావేయరాదని ఆయన అన్నారు.

మధ్యప్రదేశ్‌లో సమర్థన

రాజమాత ప్రకటన

గ్వాలియర్ మే 3

రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి యెన్నికలలో ప్రతిపక్ష పార్టీలు ప్రతిపాదించిన అభ్యర్థులను మధ్యప్రదేశ్ ఐక్య శాసనసభాపార్టీ బలపరుస్తుందని ఆ పార్టీ నాయకురాలు, రాజమాత విజయరాజే సిందియా నేడొక ప్రకటనయిస్తూ తెలిపింది.

ఉన్నతమైన యీ పదవి వాస్తవప్రతిష్ఠను నిలబెట్టడానికి యీ యెన్నికలు అవకాశం కలిగిస్తున్నయని అన్నారు. రాష్ట్రపతి పదవికి పోటీ చేస్తున్న కోకా సుబ్బారావును, ఉపరాష్ట్రి పదవికి పోటీ చేస్తున్న శ్రీ హబీబుల్లా వోట్లయిచ్చి వారిని ఐక్యసంఘటనశాసనసభ పార్టీలోని పార్టీ నాయకులు నిశ్చయించారని ఆమె చెప్పారు.

ఐక్యశాసనసభ పార్టీకి, 15 మంది పార్లమెంటుసభ్యులు, 119మంది శాసనసభ్యులున్నారు

కాంగ్రెస్‌లో సోషలిస్టు భావాలు గలవారి ఆలోచనా ధోరణి

న్యూఢిల్లీ, మే 2

కమ్యూనిస్టుపార్టీ చెబుతున్నట్లు దేశంలోని కార్మికులు, కర్షకులు సంఘటితమై తమ హక్కుల సాధనకు గట్టి పోరాటం సాగిస్తూ, సోషలిజం నిర్మించడానికి కాంగ్రెసులోపల, వెలుపలగల అభ్యుదయ కాముకులు, ఇతర ప్రగతిశీల శక్తులు ఐక్యమై వ్యూహరచన శక్తులను, అభివృద్ధి విరోధక శక్తులను మూలద్రోయవలసిన అవసరం కలదన్న విషయంతో తాను ఏకీభవిస్తున్నానని కేంద్ర మాజీ మంత్రి శ్రీ కె. డి. మాలవ్య నిన్న ఇక్కడ జారీ చేసిన వ్యక్తిగత ప్రకటనలో పేర్కొన్నారు.

అయితే, కాంగ్రెసులో సోషలిస్టు భావాలు గలవారు కాంగ్రెసులోనే వుంటూ, తమ నంబర్లలో అభివృద్ధి నిరోధక శక్తులపై పైచేయి సంపాదించడానికి గట్టిగా కృషిచేయవలసిన అవసరం కలదని, శ్రీ అశోక్ మెహతా, ప్రముఖ్యాన్యాయం వంటి తప్పుడు రాజకీయపోకడల తప్పును ప్రభావం నుంచి కాంగ్రెసును ఇటుపట్ల ఎత్తవేయడానికి అవకాశం కలదని తానుభావిస్తున్నట్లు ఆయన వివరించారు.

ఇటీవల కేంద్రప్రభుత్వం కంబోడియా శరణార్థులను చేయడం, చీనాయుద్ధంపై నిర్వర్తించాల్సిన నడిపించడంవంటి పర్యవసానాలు నిరాశకరమైనవేనని అయినా రాజకీయ భూకంపాలపై తగిన సమయం చూసి దెబ్బతీయవచ్చునని, తపస్సు కమ్యూనిస్టు నాయకులైన శ్రీ డాంగే, శ్రీ రాజేశ్వరరావులు ఈ వ్యక్తిగతంగా అర్థం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

మద్యనిషేధాన్ని రద్దు చేసి, పాలసర్వీసీ యిచ్చి, నాసమైన ధరలకు పాలను సరఫరా చేయాలని లోకాయుక్తలోని కాంగ్రెస్ శీల ప్రతినిధివర్గం రాష్ట్ర వ్యవసాయ మంత్రికి సమర్పించిన సవరణతీర్మానంలో కోరారు.

ఏలూరులో 'మే దినోత్సవం'

ఏలూరు, మే 1

ఏలూరు పట్టణంలో మేడే సంబరోత్సవం కార్మిక ప్రాంతాల్లో వైభవంగా జరిగింది. గాంధీనగరం ఏరియాలో తెల్లవారు జామున కమ్యూనిస్టు కార్యకర్తలు, కార్మికసంఘాల వారు ఎర్రజండాలు చేతబూని మేడే ప్రాముఖ్యాన్ని వివరిస్తూ, 'ప్రపంచ కార్మికులారా ఏకంకావాలి' అనే నినాదాలు ఇస్తూ ప్రభాత్ ఫేరీ జరిపారు. గన్‌జజార్ సెంటర్‌లో ఎర్రజెండాల తోరణాలతో చక్కగా అలంకరించారు. శ్రీ కె. అప్పారావు జండా ఎగురవేశారు.

26 వ వార్డు కూడలిలో శ్రీ యం. కొండారావు జెండా ప్రతిష్ఠాపన జేశారు. పట్టణ కమ్యూనిస్టు సమితి కార్యవర్గి శ్రీ అత్తలూరి సత్యేశ్వరరావు మేడే ప్రాముఖ్యతను వివరిస్తూ ఉపన్యసించారు.

21 వ వార్డులో శ్రీ డోకల పాపారావు, 22 వ వార్డులో పుప్రసి పెదబాతయ్య, 20 వ వార్డులో శ్రీ సి. హెచ్. రమణమూర్తి 25 వ వార్డు చేనేత కార్మికుల సెంటర్‌లో శ్రీ అల్లాడ వీరరాజు, గౌరిమందిరమ్ సెంటర్‌లో శ్రీ బి. ఏసుబాబు, 16 వ వార్డులో కార్మిక నాయకులు శ్రీ పూడి అప్పలస్వామి, కొత్తగూడెంలో శ్రీ కోటి రాములు, చాటపర్రురోడ్డు ప్రాంతంలో శ్రీ ప్రసాద వెంకటేశ్వరరావు, తుమ్మరి వీధిలో శ్రీ చింతల్లి నాగభూషణం, ఇంకా 9 వ వార్డులోనూ జండాప్రతిష్ఠాపన మహోత్సవాలు జరిగినాయి. శ్రీ ఆర్. వెంకటేశ్వరరావు పలు కేంద్రాలలో మేడే ప్రాధాన్యతను వివరిస్తూ మాట్లాడడం జరిగింది. సాయంత్రం రామచంద్రరావుపేట పాడ్చుసమీపానగల మైదానంలో కార్మిక నాయకులు శ్రీ బనిశెట్టి అప్పారావు అధ్యక్షతన బహిరంగసభ జరిగింది.

సభలో శ్రీయుతులు అత్తలూరి సత్యేశ్వరరావు కడుపు రాములు, కుంచే అప్పారావు తదితరులు ఉపన్యసించారు.

వక్తలు మే దినోత్సవ ప్రాధాన్యతను తెలియజేస్తూ, కార్మికులు సంఘగతులయిన మేడేకొన్నిరాష్ట్రప్రభుత్వాలు నెలపుదినంగా ప్రకటించనప్పటికి మన రాష్ట్ర ప్రభుత్వం అధికారంగా చేయకుండా కార్మిక వ్యతిరేక విధానాలను ప్రదర్శించు తున్నదని విమర్శించారు. కార్మికవర్గ ఐక్యతను, ప్రసంగ కార్మికుల ఎడ సౌభ్రాతృతను ప్రకటించడం జరిగింది. పట్టణంలోఆటోమిల్లు, సామిల్లు, ప్రింటింగ్ ప్రెసులు, బీడీ, చుట్ట పరిశ్రమల్లో పనిచేసే కార్మికులు ఎనుల్లోకి పోకుండా నెలపులు పొందారు.

నవభారతం

బీహారులో పెట్టుబడిదారుల పడిగాపులు

పాట్నా, మే 2

భారతదేశంలోని కోటీశ్వరులలో అగ్రగణ్యులైన శ్రీ జె. ఆర్. డి. తాతా బీహార్ రాష్ట్ర సచివాలయంలో రెవిన్యూమంత్రి శ్రీ ఇంద్రదీప్‌సిన్హా (కమ్యూనిస్టు) కార్యాలయం ఎదుట 'క్యూ'లో నిలబడవలసిన అగత్యం ఇటీవల ఏర్పడిందంటే, బీహారులో పరిస్థితి ఎంతగా మారిందో గ్రహించవచ్చు.

జెమ్‌షెడ్‌పూర్‌లోని తాతా ఎస్టేట్‌లను రద్దు చేయడానికి బీహార్ మంత్రివర్గం నిర్ణయించడంతో. ఇంతవరకు రాష్ట్ర మంత్రులవద్దకు పరుగెత్తుతు రావలసిన అగత్యం ఎదురైన శ్రీ తాతా రెవెన్యూ మంత్రి శ్రీ ఇంద్రదీప్‌సిన్హా స్వయంగా కలుసుకొనడానికి రావలసి వచ్చింది.

వరుస క్రమం ప్రకారమే తనను కలుసుకొన వచ్చిన వారికి రెవెన్యూమంత్రి ఇంటర్వ్యూలు యిస్తున్నందున, శ్రీ తాతా బయట నిలబడక తప్పలేదు.

కాకితో కబురంపితే, కాంగ్రెసు మంత్రులు ఇంతమంది తాతా దగ్గరకు పరుగెత్తు తుండేవారు. అలాంటి తాతా స్వయంగా మంత్రిని కలుసుకొనడానికి వచ్చినప్పటికి. సామాన్య మానవునివలె ఆఫీసు బయట కొంతసేపు నిలబెట్టి నందుకు శ్రీ తాతా లోనికి కినిసిపోన్నారు. తదుపరి బొంబాయి సభలో ప్రసంగిస్తూ తన మనస్సులోని ఆక్రోశాన్ని వెళ్లబోశారు. బీహార్ రెవెన్యూ మంత్రి శ్రీ ఇంద్రదీప్ సిన్హా ఒక సభలో మాట్లాడుతూ తాతా కాలం నాటి పనస్తత్వాన్ని వ్యక్తం చేస్తున్నారని శ్రీ తాతా అన్నారు.

కోటీశ్వరుని 'క్యూ'లో నిలబెట్టిన కమ్యూనిస్టు మంత్రి

కోటీశ్వరుల కుటుంబాలలో ఒకటి 'టైమ్స్ ఆఫ్ ఇండియా' గ్రూపు పత్రికల అధినేత అయిన శ్రీ ఎస్. పి. జైన్‌కు కూడా ఇలాంటి అవస్థ ఎదురైంది. బీహార్ మంత్రులు ఢిల్లీ వచ్చిన సందర్భంలో, వారిని కలుసుకొనడానికి వెళ్లిన శ్రీ జైన్ చాలాసేపు బయట పడిగాపులు పడిపోవలసి వచ్చింది.

జైన్‌కు పట్టిన అవస్థ

శ్రీ ఎస్. సి. జైన్‌కు లోగడ కాంగ్రెస్ ప్రభుత్వం స్వల్పమైన రేటుపై పారిశ్రామిక కాంట్రాక్టులు యిచ్చింది. తన కాంట్రాక్టులను మార్చాలని బీహార్ ప్రభుత్వం నిశ్చయించింది.

ఆదాయం పెంచే కొత్త మార్గాలు

బీహార్ రాష్ట్ర ప్రభుత్వం తన ఆదాయాన్ని పెంచుకొనడానికి అనేక కొత్త మార్గాలను అన్వేషించి తోడుతున్నట్లు తెలుస్తున్నది

బీహార్‌లోని గనులపై లెవీలను, రాయల్టీలను పెంచాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. దీనికి కేంద్రం అనుమతి కోసం ఢిల్లీకి జాబు రాశారు.

మామూలుగా రద్దుచేసి, వ్యవసాయ ఆదాయపు పన్నును ప్రవేశపెట్టడానికి రెవెన్యూ మంత్రి శ్రీ ఇంద్రదీప్ సిన్హా ఒక పథకాన్ని రూపొందించారని తెలుస్తున్నది.

రాష్ట్రప్రభుత్వం అభిప్రాయాల్ని కాదనేహక్కుఆకాశవాణికిలేదు.

బెంగాల్ కార్మికమంత్రి స్పష్టీకరణ

కలకత్తా మే 2

"ఒక రాష్ట్ర ప్రభుత్వం అభిప్రాయాలను కాదనే హక్కు, అని ప్రసారం కాకుండా తొక్కిపెట్టే హక్కు ఆకాశవాణి స్థానిక అధికారులకు లేదు" అని పశ్చిమబెంగాల్ కార్మిక శాఖామంత్రి శ్రీ సుబోధ్ బెనర్జీ నేడిక్కడ పత్రికల వారితో చెప్పారు.

శ్రీ బెనర్జీ మే దినోత్సవ ప్రసంగాన్ని కలకత్తా ఆకాశవాణి అధికారులు అత్యంతరం చెప్పిన పరిణామంగా ఆ ప్రసంగ ప్రసారం నిలిచిపోయిన విషయం పాఠకులు తెలిసినదే.

"నా ప్రసంగ పాఠం యూనియన్ సమాచార, రేడియోశాఖామంత్రి చెబుతున్న నిబంధనావళికి వ్యతిరేకంగా కూడా ఏమీలేదు. నేను నా ప్రసంగంలో చెప్పినవి నా స్వంత అభిప్రాయాలు మాత్రమేకాదు. అవి రాష్ట్రప్రభుత్వం అభిప్రాయాలు. కాగా, వాటిలో దిద్దుబాట్లు చేసే అధికారం ఆకాశవాణికి లేదు. ప్రజల అభిప్రాయాలకు అనుగుణమైన అభిప్రాయాలను వినిపిస్తూ ఆకాశవాణి శోధలకుపంది" అని ఆయన స్పష్టం చేశారు.

ఈ ఉదంతం గురించి త్వరలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రధానిని సంప్రతించుతారని ఆయన అన్నారు.

మరో మంత్రిచే కేంద్ర సమాచారశాఖ ఉత్సవం బహిష్కరణ

కలకత్తా మే 3

తమ మంత్రివర్గ సభ్యుని మేడే ప్రసంగాన్ని నిలివేసినందుకు ఆల్ ఇండియా రేడియో వర్కర్సు నిరసనగా, పశ్చిమ బెంగాల్ కొండజాతుల సంక్షేమ శాఖ మంత్రి శ్రీ దేవ్‌ప్రకాష్ రాయ్ యూనియన్ రేడియో సమాచారశాఖకు చెందిన ఒక ఉత్సవాన్ని నేడు బహిష్కరించారు.

నాడియాజిల్లా రాణాఘాట్ కేంద్రరేడియో సమాచార మంత్రిత్వశాఖకు చెందిన ఒక సమాచార కేంద్రాన్ని శ్రీ రాయ్ ప్రారంభించవలసి వున్నది.

పెకింగ్‌లో మేడే చూటే హోజరు

పెకింగ్, మే 2

ఇటీవల మావో ముఠా జారీచేసిన వాల్ పోస్టర్లలో తీవ్ర విపర్యయాలకు గురిచేయబడిన చైనా రెడార్మీ నిర్మాత హార్డల్ చూటే, ఉపప్రధాని చెన్‌యెన్, టిబెట్‌లోని మావో వ్యతిరేకవర్గ సైనిక నాయకుడు జనరల్ వాంగ్‌కోహువాలా ముగ్గురూ నిన్న పెకింగ్‌లో మే దినోత్సవ సందర్భంలో మావో, రక్షణ మంత్రి లిన్ పియావో, ప్రధాని చౌ ఎన్‌లైల సరసన నిలబడి, ప్రదర్శనను తిలకించారని పెకింగ్ రేడియో, నవచైనా వార్తా సంస్థలు ప్రకటించాయి.

ఈ వార్త రాజకీయ పరిశీలకుల దృష్టిని బాగా ఆకర్షిస్తున్నది.

చూటేను, చెన్ యీను నాయకత్వం నుంచి తొలగించడం మావో ముఠాకు అంతమలభం కాదన్న విషయం తేలిపోయి వుంటుందని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

ఇది ఇలా వుండగా, టిబెట్‌లోని మావో వ్యతిరేకవర్గ నాయకుడు జనరల్ వాంగ్‌కోహువాతో మావో ముఠా రాజీపడి వుండవచ్చునని వారు వ్యాఖ్యానిస్తున్నారు.

చైనా అధ్యక్షులు లీషావోచీ, చైనాకమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి టెంగ్ సియావో పింగ్ లిద్దరు మాత్రం 'మే డే' ప్రదర్శనకు హాజరు కాలేదు. వారు ఎక్కడ వున్నారో తెలియదు.

గుంటూరులో అగ్ని ప్రమాదం

గుంటూరు, మే 2

ఈ రోజు ఉదయం 11 గంటలకు ఇక్కడ శ్రీనివాసరావు రోడ్డులో ప్రమాదవశాత్తు జరిగిన అగ్ని ప్రమాదంలో 11 ఇళ్లు పూర్తిగా దగ్ధమై పోయాయి

ఈ 11 ఇండ్లలో దాదాపు 30 కుటుంబాల వారు అద్దెకు వుంటున్నారు. వీరంతా పూరాకు కంపనీలో పనిచేసేవారు అగ్ని ప్రమాదం సంభవించిన సమయంలో వీరంతా పనులో వున్నారు.

అగ్నిమాపక యంత్రాలు సకాలంలోనే ప్రమాద ప్రదేశానికి వచ్చినప్పటికీ, దగ్గరలో నీరు లేనందుకు సిబ్బందికి ఇబ్బంది ఎదురవుతూ వచ్చింది.

అగ్ని ప్రమాదంలో సర్వస్వాన్ని కోల్పోయిన కుటుంబాలవారికి ఆ వార్డులోని మున్సిపల్ కౌన్సిలర్ శ్రీకోటవెంక టేశ్వర్లుతదితరులు సహాయపడ్డారు.

తూర్పు పాకిస్తాన్‌లో పెనుతుఫాను

10 వేలమంది నిరాశ్రయులు; 25 మంది మరణించినట్లు వార్త

ఢాకా, మే 2

తూర్పుపాకిస్తాన్‌లో ఢాకా, కోమిల్లా జిల్లాలలో సంభవించిన తుఫాన్ తీవ్రతతో మొత్తం 25 మంది చనిపోయారని యిక్కడకు ఆ దిన సమాచారంద్వారా తెలుస్తున్నది.

ఢాకాజిల్లా మున్షీగంజ్ ప్రాంతంలోను, కోమిల్లాజిల్లాలోని లక్సమ జిల్లాలలోని అనేక గ్రామాలలోనూ, సంభవించిన పెనుతుఫాను ఫలితంగా 20 నిముషాలలో మొత్తం 200 మంది గాయపడ్డారు. మొత్తం 2 వేల ఇండ్లు పూర్తిగా లేక సగం నాశనం అయ్యాయి. 10,000 మంది నిరాశ్రయులయ్యారు.

అస్సాంలో పెనుతుఫాన్

గౌహతి, మే 2

అస్సాంలోని గోయల్‌పూర్ జిల్లా, గారోకొండ జిల్లాలోని కొన్ని ప్రాంతాలలో గత నెల 30 వ సంభవించిన పెనుతుఫాన్‌లో ఒకరు చనిపోయారని, 8 మంది గాయపడ్డారని, 2వేల కుటుంబాలకు ఆశ్రయంలేకుండా పోయిందని యిక్కడకు ఆలస్యంగా అందిన సమాచారం ద్వారా తెలుస్తున్నది.

గంటకు 85 నుండి 95 మైళ్ళవరకుతుఫాన్ వీచిందని తెలుస్తున్నది.

అనేక గుడిసెలు, పారశాలలు కూలిపోయాయి. అనేక పశువులు మరణించాయి. పంట కూడా నష్టపోయింది. టెలికమ్యూనికేషన్లు దెబ్బతిన్నాయి.

దోనాంగ్ పట్టణంలోనూ, దాని పరిసర ప్రాంతాలలోనూ తుఫాన్ సంభవించింది. పర్యాత భారీవర్షం పడిందని షిల్లాంగ్‌నుండి యిక్కడకు అందిన సమాచారంద్వారా తెలుస్తున్నది.

అనేక ఇండ్లు కూలిపోయాయి. టెలిగ్రాఫ్‌సూత్రాలు అస్తవ్యస్తమయ్యాయి. పలితంగా రోడ్లు రవాణాకు అంతరాయం కలిగింది. వరగండ్ల వానపడడంతో పంట అధికంగా దెబ్బతిన్నది.

విజయవాడలో ఉష్ణోగ్రత

విజయవాడ, మే 3

ఈ రోజు విజయవాడలో ఉష్ణోగ్రత 108 డిగ్రీలు ఫారన్‌హీట్ వుంది.

తుంగభద్ర దిగువ కాల్వకింద రైతులకు సమృద్ధిగా నీరు

కలెక్టర్ ప్రకటన

కర్నూలు, మే 3

తుంగభద్ర దిగువకాల్వ చివ్వటివరకు నీరు కూడా ఇక మీదట సమృద్ధిగా నీరు లభిస్తుందని, జాయింటు కలెక్టర్ శ్రీ వాణీరావు నిన్న యిక్కడ చెప్పారు.

తులవద్దనుండి అందిన సమాచారం ప్రకారం ఆ యా అధికారులు ఇచ్చిన వర్షాలు తీసుకున్నారని చెప్పారు. అయితే లేనంతా ఈ కాల్వక్రింద నీరు వాడుకునే రైతులు పొదుపుగా వాడుకోవడం గట్టిగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.

కాల్వలకు గండ్లుపడకుండా, ఆయకట్టులో లేని రైతులు నీరు వాడుకోవటంవల్ల అయకట్టుదాన్లు ఇబ్బందులకు లోనవుతున్నారని చెప్పారు.

కలకత్తాలో బొగ్గు వాగ్గుల్తె డిమాండ్

మెత్తని బొగ్గు ఉత్పత్తిచేసే గనుల అసోసియేషన్‌చే

ధన్‌బాద్, మే 3

మెత్తటి బొగ్గు ఇటుకలు కాల్చే బొగ్గును రవాణా చేయడానికి వాగ్గులు సంపించాలని డిమాండు చేస్తూ మే 4 నుండి కలకత్తాలో వున్న కార్బు అన్నీయ రైల్వే జనరల్ మేనేజర్ కార్యాలయం ఎదుట మెత్తటి బొగ్గు ఉత్పత్తి కారులు ఆందోళన చేపడుతున్నారు. 30 మంది సిబ్బందులు ప్రదర్శనలు జరుపుతున్నారు.

గుంటూరులో కొత్త పోస్టాఫీసు

గుంటూరు, మే 2

గుంటూరు పట్టణంలో కొత్త పోస్టాఫీసు ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం నిర్ణయించింది. ఈ పోస్టాఫీసు ఆదివారం ప్రారంభమవుతుంది.

మైసూరు అసెంబ్లీలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితి

ఎజెండాలోని ఒక్క అంశంపైనయినా చర్చ జరగకుండానే సమావేశం వాయిదా

బెంగుళూరు, మే 2

రాష్ట్ర శాసనసభ చరిత్రలో ఎన్నడు కనివినీ ఎరుగనంతటి తీవ్ర గందరగోళం, గలభా ఈ రోజు మైసూరు శాసనసభలో జరిగింది పాలకపక్ష సభ్యులు ప్రతిపక్ష సభ్యులు పరస్పరం దూషించుకుంటూ బిగ్గరగా కేకలు వేసుకోవటంతో సభా కార్యక్రమానికి పూర్తి అంతరాయం ఏర్పడింది.

నెల రోజుల తర్వాత ఈ రోజు రాష్ట్ర శాసనసభ సమావేశం ప్రారంభమయ్యింది. 5 గంటలసాటు జరిగిన యీ సమావేశంలో ఎజెండాలోని ఒక అంశంపైనయినా చర్చ పూర్తి కాలేదు.

శాసనసభ సమావేశం వ్యవధిని తగ్గించుకో రాష్ట్ర ప్రభుత్వం చేసిన నిర్ణయాన్ని ప్రతిపక్ష సభ్యులు నిరసన చేశారు. ఏ కారణంతో ప్రభుత్వం ఈ పని చేసిందని అడిగారు

మధ్యాహ్నం ముఖ్యమంత్రి యిచ్చిన సమాధానం. తన అంశాలపై స్పీకర్ ఇచ్చిన రూలింగ్ సభ్యులను సంతృప్తి పరచలేదు. ప్రభుత్వంపుండి సంతృప్తి కరమయిన సంజాయిషీలభించేవరకు సభాక్రమం చేపట్టలేదని ప్రతిపక్ష సభ్యులు హెచ్చరించారు.

సభలోని ఉభయ పక్షాల సభ్యులు కేకలు వేయటం, పరస్పరం నిందించుకోవటంతో గందరగోళం వ్యాపించింది.

సభ్యులు మాట్లాడిన నిందాత్మక మాటలన్నింటినీ రికార్డునుండి తొలగిస్తున్నట్లు స్పీకర్ ప్రకటించారు.

సభ్యులు ప్రశాంతంగా వుండి ఎజెండా ప్రకారం చర్చలు ప్రారంభించాలని స్పీకర్ కోరారు.

ఎందువల్ల సభా సమావేశం వ్యవధిలో కోతపెట్టవలసి వచ్చిందో ప్రభుత్వం సరియైన జవాబు చెప్పేవరకు సభా కార్యక్రమం జరగటానికి వీలులేదని ప్రతిపక్ష నాయకులు అన్నారు.

కాల్ ఎటెన్షన్ తీర్మానానికి నోటీస్ ఇచ్చిన సభ్యుడ్జి, తీర్మానం ప్రతిపాదించవలసిందిగా ఆ దశలో స్పీకర్ కోరారు. తాము తెచ్చిన అంశానికి సరియైన జవాబులేదని, వేరే పక్షయమైన చర్చ జరగటానికి వీలులేదని, చలువు సభ్యులు అభ్యంతరం తెలిపారు.

శ్రీ యస్. గోపాలగౌడ (యస్. యస్. పి) లేచినిచోటివిషయం ప్రసంగించబోయారు. యిచ్చమొచ్చిన అంశంపై మాట్లాడానికి వీలులేదని స్పీకర్ అన్నారు. అయినా శ్రీ గౌడ్ తిరిగి మాటాడబోయారు. హెచ్చరికల నందిగా స్పీకర్ ఆదేశించారు.

అంతట ప్రజాసోష్ట సభ్యుడు శ్రీ యస్. చెన్నారెడ్డి లేచి స్పీకర్ నుద్దేశించి యిలా అన్నారు:

పుస్తకాల్లో సభలో వుండకపోవటం లేక వద్దనా? మీ అభిప్రాయం. జడిపిల్లల పట్ల వ్యవహరించుకున్నట్లుగా మీరు వ్యవహరిస్తున్నారు....(తర్వాత మాటలు అలజడిలో వినిపించలేదు).

స్పీకర్: కూర్చోమని నేను సభ్యుణ్ణి 10 దఫాలు కోరాను. అయినా సభ్యులు వినలేదు. సభాధ్యక్షునికి లభించే గౌరవం యిదేనా?

తర్వాత చెన్నయ్య చెప్పింది అల్లరిలో వినిపించలేదు.

చెన్నయ్యను కూడా కూర్చోమని స్పీకర్ కోరారు.

కూర్చోనేది లేదని చెన్నయ్య స్పష్టం చేశారు.

స్పీకర్: సభ విడిచి వెళ్ళవలసిందిగా సభ్యుణ్ణి కోరుతున్నాను.

చెన్నయ్య: ఆ పనిచేయటం మీ వల్ల కాదు.

ఈ దశలో చాలామంది సభ్యులు లేచి మాట్లాడబోయారు.

ఆర్డర్ లేకపోతే సభను వాయిదా వేస్తానని స్పీకర్ హెచ్చరించారు.

కొంతసేపటికి సభలో వర్షపుజడిగింది. సభ్యాధ్యక్షుని మాటనలను పాటించవలసిందిగా తాను స్పీకర్‌సభ్యులకు కోరారు.

సభాధ్యక్షుని మాటనలను తిరస్కరించగలనని ఎవరైనా భావిస్తున్నట్లయితే తాను స్పీకర్‌పదవికి రాజీనామా చేస్తానని అన్నారు.

సభ సమావేశం మొదట్లోనే ఎదురవల్ల సమావేశం వాయిదా వేయవలసి వచ్చిందో ముఖ్యమంత్రి వివరిస్తే తగాదా వచ్చేదా లేకపోయేదని శ్రీ హెచ్. సిద్దవరప్ప అన్నారు.

సభాకార్యక్రమంలో కోతపెట్టే ఆలోచన వుంటే ఆ విషయాన్ని ముందుగా ముఖ్యమంత్రి సలహా కమిటీలో ప్రస్తావించి వుంటే బాగుండేదని అన్నారు;

సభాధ్యక్షుని మాటనలను ధిక్కరించడం తగదని ఒక కాంగ్రెస్ సభ్యుడు ఈ దశలో అనటంతో సభలో తిరిగి గొడవ మొదలు దేరింది. ఎవరికివారు లేచి మాట్లాడటం మొదలు పెట్టారు.

వాయిదా తీర్మానానికి నోటీసు యిచ్చిన సభ్యుడు తీర్మాన ప్రతిపాదనకు సిద్ధంగా లేనట్లు తాను భావించవచ్చునా? అని స్పీకర్ అన్నముందట తాను లేవనెత్తిన అంశంపై ఏదో ఒకటి తేలేవరకు మరో అంశాన్ని చర్చకు తీసుకోరాదని ప్రతిపక్ష నాయకుడు పునరుద్ఘాటించారు.

ప్రభుత్వం తన యిష్టం వచ్చినట్లు బడ్జెట్‌ను రిజెక్ట్ చేయలేదని శ్రీ హెచ్. యస్. చిన్న బసప్ప (జనతా కాంగ్రెస్) అన్నారు.

తాను వాయిదా తీర్మానానికిగాక, సభా హక్కుల తీర్మానానికి కూడా నోటీస్ యిచ్చానని శ్రీ గౌడ్ చెప్పారు.

నిర్ణీత వ్యవధిలోపే సమావేశం అరగంట ఎక్కువసేపు జరిగినందు ఒక సమ్మెకు అనటంతో సమావేశాన్ని స్పీకర్ రేపటికి వాయిదావేశారు.

సవరణ

3-5-87వ తేదీ విశాలాంధ్ర సంచిక 5 వేజీ నాలవ కాలమలో "డాక్టర్ పుచ్చలపల్లి రామచంద్రారెడ్డి అకాల మరణానికి సంతాపం తెలుపుతూ తీర్మానించాడు" అనుచోట ఐదులు అండులో తీవ్రమైన అచ్చుతప్పు దొర్లింది. ఇందుకు మా విచారాన్ని తెలియజేస్తూ సవరించి చదువుకోవలసిందిగా కోరుతున్నాము.

— సంపాదకుడు

దొంగల ముఠాతో కొందరు వర్తకుల, పోలీసుల లాలూచీ

విజయవాడలో సాగుతున్న తంతు

[విశాలాంధ్ర విలేకరి]

విజయవాడ, మే 2

విజయవాడ రైల్వే స్టేషన్ పరిసరాలలో నడచుచున్న, ఆగిన వాగన్లనుండి సామాన్లు దొంగిలించటం, ప్రేక్షకులు పడగొట్టడంలాంటి దొంగతనాలు నిరాటంకంగా కొనసాగుతూ వుంటాయి. అ సరాలు, బట్టలు, యినుము-యిది అది యేమిటి అన్ని రకాల వస్తువులు దొంగిలించబడటం క్రమక్రమంగా పెరుగుతూంది.

ప్రేక్షకు దొంగలు బాస్కరరావుపేట ప్రాంతములో అత్యంత సాహసంతో దొంగతనం జేస్తుంటారు. వీరు కత్తులు, కర్రలు, రాడ్స్ వగైరా ఆయుధాలతో రైల్వే రక్షక దళాల పైనూడా అస్త్రశస్త్రాలు తిరుగబడుజేసి తీవ్రంగా గాయపర్చటం అనుమానాలు. వీరికి నాయకులు బాల, చినసత్యం, బుజ్జి, పోకల చిన్న, పెద సత్యం, రాజు వగైరాలు. వీరు అనేకవాగ్లు దొంగతనాలకి చెందిన నేరాలకుగాను కేసులలో ముద్దాయిలుగా వున్నారు.

వారు తమ దొంగతనాన్ని సాగించడంలో కొంతమంది రైల్వే రక్షక దళాల సహకారంతోనే వస్తుంటారు ప్రేక్షకు 0.50 లు యీ దళానికి ముడుతుంటాయట. ప్రేక్షకు తొలగించిన యీ ఖరీదైన దొంగసరుకును కొనే వారు వ్యాపారులకు వాటిని అమ్మి లాభాలు గడించుకుంటూ వుంటే, ఆ వ్యాపారులు రైల్వే రక్షకదళాలు, స్థానిక పోలీసులు, రైల్వే పోలీసులకు వారి వారి నెలవారీ, వారంవారీ మామూళ్ళు చెల్లించి వారు లాభం పొందుతూ వుంటారు. ఆది వ్యాపారులలో ప్రముఖ శ్రేణికి చెందినవాడు పెదుపల్లి నాంచారయ్య అనబడు కాకినాడ వ్యాపారంలో విందులు, వినోదాలు, త్రాగుడు, తందనాలు అన్నీ ఏర్పాటు చేసి, తన వ్యాపారాన్ని దొంగ సరుకులు కొని అమ్మే వ్యాపారాన్ని నిర్విఘ్నంగా కొనసాగించుకుపోతున్నాడు. పైగా, యిటీవల కాంగ్రెస్ పతంగాన్ని స్వీకరించి పాలక పక్షం కాంగ్రెస్ నాయకుల ఆశీర్వచనాలతో మరింత జోరుగా ఈ వ్యాపారం సాగించుకుపోతున్నాడు. అనేక పోలీసు విషయాలు యితనికి సంబంధం వుందని, రాగితీగలు దొంగిలించిన కేసులలో సూడ యీయన పాత్రవుందని అంటారు.

అయినా, అప్పుడప్పుడు కడ్డుబడ సంఘటన పిగర్ తగాదాలు వచ్చినట్లు అట్టి తగాదా ఒకటి గడచిన ఏప్రియల్ 26వ తేదీ రాత్రి జరిగింది. ఆ సంఘర్షణలో సస్పెండ్‌లోని లుబడుచు రైల్వేరక్షక దళ సభ్యుల్ని యీ ప్రేక్షకు దొంగల ముఠా తీవ్రంగా కొట్టారు. ఈ అనుచూచి నాందర్యయ్య, తనకు స్థానికంగా కక్ష తీర్చుకొనదలచిన కొందరి యువకుల పేర్లను రైల్వే రక్షకాధికార్లకు యిచ్చి, వీరే కొట్టారని వారికినత్యపెప్పినట్లు, అందుచే వారిపనిగా డ్యూటీ చేస్తున్న పేక పెద పాచ్చారావు ఆ యువకులలో ఒకడని, అతనిని రాత్రి 2 గంటలకు ఆర్. పి. యస్. ఆఫీసుకు తీసుకొని వెళ్ళి, ఇన్‌స్పెక్టరు రంగారావు, తన ముగ్గురు-వెదనాచ్చారు విపరీతంగా మోది

మెషినరీ అమ్మకము

ఎర్రుపాలెం. వరంగల్‌లో జర్మనీ క్రుప్స్ లాహోర్ 150 ఫ్రెషర్ స్టాండర్డు ఎక్స్‌సెల్లర్లు. రిపార్కులు, రిపేరులేని లోకోటైపు బాయిలరు, వర్టికల్ బాయిలరు కళ్యాణి రికార్డుగేటరు, రైస్‌మిల్. 60 H.P. కరెంటు మోటారు, జింకురేకులు యితర సామాన్లు అమ్మకమునకు సిద్ధముగాయున్నవి. కావలసినవారు మాతో సంప్రదింపండి.

ఐ. యల్. ఆర్షసర్,
12/13 మెయిన్‌రోడ్. వరంగల్.

టెండరు నోటీసు

ద్వారపూడి గ్రామ పంచాయతీకి ఆదిత్య పవర్ ప్రేయరు ద్వారపూడి వద్దగింతకు ఎవరు ఎంతకు సప్లయి చేయగలరో టెండర్లు ముందుగా రు. 30/-లు ధరావత్తు చెల్లించిన రశీదుతో జతపరచి, సీల్డు కవర్లలో తి 12.5.1967 తేదీ మధ్యాహ్నం 3 గంటల లోగా యీ దిగువవారికి అందునట్లు కోర బడుచున్నవి. పూర్తి వివరములు ఆఫీసు పని చేయు వాలమలో తెలుసుకోవచ్చును.

ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు,
గ్రామ పంచాయతీ, ద్వారపూడి.
1-5-67

"అతివాద" కమ్యూనిజం: ఒక బాలారిష్టం

అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమ మహాధినేత, మహామహోపాధ్యాయులు, సోవియట్ రాజ్య నిర్మాత రచించిన ఈ మౌలిక గ్రంథం. ఆ రోజుల్లో అనేకమంది కమ్యూనిస్టులను పట్టుకుపీడిస్తున్న అతివాద, ఒంటెత్తు దుస్సాహసిక ధోరణులను అతి నిశితంగా దుయ్యబట్టింది. మార్క్సిస్టు వ్యూహాన్ని, ఎత్తుగడలను అది బహు చక్కగా వివరిస్తున్నది. వర్తమాన సజీవ ప్రాధాన్యం కలిగిన గ్రంథం అది.

పేజీలు 160, వెల : రు. 0-60

విశాలాంధ్ర పబ్లిషింగ్‌హౌస్, విజయవాడ-2

విశాలాంధ్ర బుక్‌హౌస్-సుల్తాన్‌బజారు-హైద్రాబాదు.

ADMARK

శ్రీమతి గాంధీకి రాజాజీ అభయం

రాష్ట్రపతి ఎన్నికలో జాకిర్ హుస్సేన్ ఓడినా ఆమె రాజీనామా చేయనవసరంలేదట

మద్రాసు, మే 3

రాష్ట్రపతి ఎన్నిక పరిణామం యేమైనా దాని ప్రభావం శ్రీమతి గాంధి పదవిపై వుండనవసరం లేదు అని స్వతంత్రపార్టీ నాయకులు శ్రీ రాజగోపాలాచారి నిన్నటి "స్వరాజ్య" పత్రికలో రాశారు.

శ్రీమతి గాంధి రాష్ట్రపతి పదవికి తన అభ్యర్థిగా ఎంచుకున్న డాక్టర్ జాకిర్ హుస్సేన్ ఓడిపోతే, ఆమె రాజీనామా యివ్వవలసివుంటుందనే డాక్టర్ లోహియా అభిప్రాయంతో తాను యేకీభవించడం లేదని ఆయన యీ వ్యాసంలో చెప్పారు.

ప్రభుత్వ విధానాలపై రాష్ట్రపతి ఎన్నికపై పాంతన లేదనీ దానీ విషయంలో శ్రీ దావన్‌తో యేకీభవిస్తున్నానని శ్రీ రాజగోపాలాచారి చెప్పుకున్నారు.

డా॥ జాకిర్ హుస్సేన్ విజయం తథ్యమని కామరాజ్

న్యూఢిల్లీ, మే 2

రాష్ట్రపతి యెన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి డా॥ జాకిర్‌హుస్సేన్ తగినంత మెజారిటీతో ఎన్నికకాగలరని, కాంగ్రెస్ అధ్యక్షుడు కామరాజ్ నాడిక్కడ అన్నారు.

మద్రాసునుండి తిరిగి వచ్చిన తరువాత పత్రికల వారితో ప్రసంగిస్తూ ఈవిషయం చెప్పారు.

మే7 నుండి వారంరోజులపాటు ఇక్కడ జరుగనున్న కాంగ్రెస్‌కార్యవర్గ సమావేశంలో భాషా వివాదం గూడా చర్చకు వస్తుందని మరో ప్రశ్నకు సమాధానం చెబుతూ వెల్లడించారు.

సార్వత్రిక యెన్నికలలో పార్టీ ఓటమి పరిణామం ఉత్పన్నమైన సమస్యలను కొన్నింటిని చర్చించడానికి, ప్రధానంగా ఈ ప్రత్యేక సమావేశాన్ని యేర్పాటు చేస్తున్నామని ఆయన అన్నారు.

ఆలోచనా పరుడైన రాష్ట్రపతి ఆవశ్యకత

యస్. సి. చటర్జీ వివరణ

న్యూఢిల్లీ, మే 2

నేటి రాజకీయ వ్యవస్థలో వర్తమాన పరిస్థితులదృష్ట్యా. ముఖ్యంగా 8 రాష్ట్రాల్లో కాంగ్రెసేతర ప్రభుత్వాలు వున్న తరుణంలో రాష్ట్రపతిగా వుండే వ్యక్తి ఆలోచన పరుడై వుండాలని పార్లమెంటు సభ్యులు శ్రీ యస్. సి. చటర్జీ అన్నారు.

రాష్ట్రపతిగావున్న వ్యక్తి రాజ్యాంగానికి మాత్రమే బద్ధుడై వుండి, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఉత్పన్నమయ్యే సమస్యలను నిష్పాక్షికంగా పరిష్కరించి, రాజ్యాంగయంత్రం సజావుగా సాగేటట్లుచూడాలని ఆయన అన్నారు.

సర్వ స్వతంత్రుడయిన అధ్యక్షుడు వుండాలనే వాదన ప్రమాద భరితమయినదనీ, నియంతృత్వానికది దారి తీస్తుందనీ రాజ్యాంగ విధానాల కనుగుణంగా రాష్ట్రపతి వ్యవహరించాలని అన్నారు.

మద్రాసు మంత్రివర్గ విస్తరణ

ఉపమంత్రులను చేర్చుకొంటామని అన్నాదురై

కోయంబత్తూరు, మే 2

తన మంత్రివర్గంలో పూర్తి కాలం పనిచేసే మంత్రులను, ఉపమంత్రులను చేర్చుకొంటానని మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ అన్నాదురై నేడిక్కడ చెప్పారు.

సర్క్యూట్ భవనంతో పత్రికల వారితో ప్రసంగిస్తూ ఆయన ప్రస్తుతం మద్రాసు రాష్ట్ర ప్రభుత్వంలో ఉపమంత్రులను యేర్పాటు చేస్తున్నామని అన్నారు.

ఈ మంత్రివర్గాన్ని యెప్పుడు విస్తరిస్తారని ప్రశ్నించగా 'సమయం రావాలని' అన్నారు.

ముఖ్యమంత్రులతోసహా ప్రస్తుతమంత్రుల సంఖ్య 9. మే 15నుండి రూపాయికి శేరున్నర బియ్యం సరఫరా చేస్తానని మే దినోత్సవం సందర్భంలో ఆయన చేసిన ప్రకటనను ప్రస్తావిస్తూ, సబ్సిడీనిభరించడానికి ప్రభుత్వం సిద్ధంగా వున్నదనీ అయితే దానికి తగిన వివరాలు యింకా పూర్తి కాలేదని అన్నారు. దీని ఫలితంగా ఆన్యే ఆదనపు ఖర్చులో కేంద్రం కొంత భరిస్తుందా ? అని ప్రశ్నించగా, మంచి పని లన్నింటికీ కేంద్రం సహాయం చేస్తుందని మన మెల్లప్పుడు భావిస్తాముగదా అని అన్నారు.

మే 14 నుండి అన్ని రేషన్ దుకాణాలు, మధ్యరకం బియ్యాన్ని 1 రూపాయికి శేరున్నర చొప్పున సరఫరా చేస్తాయని అన్నారు. అయితే దీనిలో సన్నరకం బియ్యం కంటె పుష్టికరమైన ఆహార విలువ వుంటుందని, సన్నరకం బియ్యం కొనేవారు కొద్దిగా యెక్కువ ధర పెట్టవలసి వుంటుందని అన్నారు.

జిల్లాలమధ్య ధాన్యం, బియ్యాన్ని సరఫరాచేసే విషయంలోవున్న ఆంక్షలను తొలగించే విషయాన్నిప్రస్తావిస్తూ, అనుకున్న 8 లక్షలటన్నుల, ధాన్యసేకరణ అయిపోయిన తర్వాత దీన్ని పరిశీలిస్తామని అన్నారు.

అట్టావా, మే 2

బీహార్ కరువు ప్రాంతాలకు సంపిం చేందుకు నౌకలలో రవాణా చేయబడిన అనేక పాలపొడి పొట్లాలు, పాకేజ్ సరిగా లేని కారణంగా అనేకం నష్టపోయాయని వచ్చిన వార్తలపై కెనడాలోనూ, భారత దేశంలోనూ పరిశీలన జరిపించవలసిందిగా కెనడా విదేశాంగ మంత్రి పాల్ మార్టిన్ నేడు ఆదేశించారు.

పంజాబ్‌లో బిర్లా విత్తన క్షేత్రం

పాత ఒప్పందాన్ని ప్రభుత్వం తిరగదోడే అవకాశం

హైద్రాబాద్, మే 2

విత్తన క్షేత్రాల విషయంలో గుత్తపెట్టుబడిదారు బిర్లాతో పంజాబ్ కాంగ్రెస్ ప్రభుత్వం కుదుర్చుకున్న ఒప్పందం అమలు జరిపేందుకు యిప్పుడేర్పడిన గుర్నాంసింగ్ ప్రభుత్వం అంగీకరించే సూచనలు కనిపించటంలేదు అయితే ఒప్పందాన్ని ఏకపక్షంగా రద్దు చేయటానికి, చట్ట సంబంధమయినకొన్ని చిక్కులను గుర్నాంసింగ్ ప్రభుత్వం ఎదుర్కొంటున్నట్లు తెలుస్తోంది.

ఈ ఒప్పందాన్ని రద్దు చేయకపోతే ప్రజలకు తామిచ్చిన వాగ్దానాన్ని భంగపర్చినట్లు అవుతుందని ఐక్య సంఘటన మంత్రులు భావిస్తున్నారు.

బిర్లాకు ప్రభుత్వ బంజరును లీజుకిస్తూ ఇదివరకటి ప్రభుత్వం కుదుర్చుకున్న ఒప్పందాన్ని పాక్షికంగా గానీ, పూర్తిగా గానీ, రద్దుచేస్తే, చాలా పెద్ద మొత్తాన్ని నష్టపరిహారంగా బిర్లాలు కోరే అవకాశం వుందని ప్రభుత్వ న్యాయసలహాదార్లు చెబుతున్నారు.

ఎకరం 1కి 30 రూపాయల రేటు చొప్పున బిర్లాకు లీజు కిచ్చిన వెయ్యి ఎకరాల క్షేత్రాన్ని ముఖ్యమంత్రి శ్రీ గుర్నాంసింగ్ ఇటీవల వెళ్ళి స్వయంగా పరిశీలించారు. ఈ ఒప్పందానికి సంబంధించినకాగితాలన్నింటిని తనకుపంపించవలసిందిగా తర్వాత ముఖ్యమంత్రి ప్రభుత్వ అధికార్లను కోరారు. రానున్న శాసనసభ సమావేశంలో ఈ సమస్య ప్రస్తావనకు వచ్చే అవకాశం వుంది.

వ్యవసాయశాఖకు గనుక ఈ వేయి ఎకరాల భూమిని స్వాధీనంచేస్తే మంచిరకం విత్తనాల ఉత్పత్తికి వినియోగించ వచ్చునని వ్యవసాయశాఖమంత్రి అధికారి ఒకరుఅన్నారు.

బిర్లాకు స్వాధీనంచేసిన వెయ్యి ఎకరాల భూమిలో మూడోవంతు భూమి యింకా అక్కడినుంచి తొలగించిన సాగుదార్ల పేరిటేవుంది. వారికింకా ప్రభుత్వం నష్టపరిహారం యివ్వలేదు. ఆ భూమి తమకే చెందాలని యింకా ఆ సాగుదార్లు నవాలు చేస్తున్నారు.

బీహార్ కరువునిధికి బాలల వితరణ

విద్యోదయ పాఠశాల పసివారి ఆదర్శం

విజయవాడ, మే 3

విజయవాడ విద్యోదయ బాలబాలికల మాధ్యమిక పాఠశాలలోని 7 వ తరగతి (బి) సెక్షన్‌లో కొందరు బాలురు, 3వ తరగతిలోని ఒక కిసీంద్లబాలికకలిసి తాము చిరుతిండ్లకోసం మిగుల్చుకున్న 4 రూపాయల 12 పైసల మొత్తాన్ని ఈరోజు బీహార్ ముఖ్యమంత్రికి పంపుతూ, తమ స్వల్ప విరాళాన్ని ఆ రాష్ట్రంలో కరువు బాధితుల సహాయనిధికి జమకట్టుకోవలసిందిగా కోరారు.

5 మంచి కారణములు

ఇండియాలో 12,000 మందికి పైగా రైతులు, కోఆపరేటివులు, ఇతర సంస్థలు దృఢమైన

యు. ఎస్. ఎస్. ఆర్. ట్రాక్టర్లు

కొనడానికి అయిదు కారణములు



యు. ఎస్. ఎస్. ఆర్. ట్రాక్టర్ల విశిష్టతను మీరే పరీక్షచేసి చూసుకోండి.

విశిష్టమైన డిజైను, సోవియట్ సాంకేతిక నైపుణ్యం. అమరవం వీటికి పట్టుకొమ్మలు—ఇవి తక్కువగా పనిచేయగలవనడానికి ఇవే మీకు హామీలు.

వివిధోపయోగాలు: ఏ రకమైన వ్యవసాయ యంత్రాలతోనైనా పని చేయగలట్టుగా ఇవి తయారుచేయబడినవి. కనుక, అన్ని రకాల వ్యవసాయ పనులకు ఇవి ఉపయోగపడగలవు.

తిప్పులులేని స్టార్టింగ్: యు.యస్.యస్.ఆర్ ట్రాక్టర్లకు ఎలెక్ట్రిక్ స్టార్టర్లు క్రాంక్ హోల్డర్‌లు కలవు. స్టీరింగ్ కూడా బహు తేలికగా వాడతగినది. స్పెషల్ హైడ్రాలిక్ సిస్టమ్: యు.యస్ యస్.ఆర్ ట్రాక్టర్ ఏటాచ్‌మెంట్‌లు హైడ్రాలిక్ పద్ధతిపై సెపరేట్ ఎగ్రిగేట్ సిస్టమ్‌తోను, 3 పాయింట్ లింకేజితోను కంట్రోలు చేయబడినవి.

తక్కువ ధర: ఇదే హార్స్‌పవర్ కలిగివున్న ఇతర ట్రాక్టర్లతో పోల్చిచూస్తే దీని ధర చాలా తక్కువ.

వ్యవసాయదారులకు మాత్రమే అమ్మబడే ప్రతి యు. యస్. యస్ ఆర్ ట్రాక్టర్‌ను అమ్మకం తర్వాత క్రమం తప్పకుండా సర్వీసు చేయబడుతుంది.

ట్రాక్టోరో ఎక్స్‌పోర్టు మాస్కో.

యు. ఎస్. ఎస్. ఆర్. ట్రాక్టర్ల అమ్మకములతో అన్ని పాండిచ్చేరి సంబంధిత సర్వీసు బాధ్యతలు, ఏకైక పంపిణీ అంగీకార పత్రంలో అక్కడి కక్కడే మరమ్మతులు గురించి సలహాలివ్వడం, సాధ్యమైన మేరకు ట్రాక్టర్ల క్షేత్రము పద్ధతులు, మరమ్మతులు, మా మరమ్మతుల కర్మాగారాలు అన్నవిషయాలు తెలియజేయగలరు.

ఎక్స్‌క్లూసివ్ డిస్ట్రిబ్యూటర్స్ ఆంధ్రా, ఆంధ్రప్రదేశ్‌కు ఎక్స్‌పోర్టర్స్, సోల్ సెల్లింగ్ ఏజెంట్లు:

భారత్ ఇండస్ట్రీస్ అండ్ కమర్షియల్ కార్పొరేషన్

బిలర్ హౌస్, పారిస్ స్క్వేర్, కలకత్తా-1. ఫోన్: 23-6571 (3 లైనులు)

● బ్రాంచి: 8 బి.టి. రోడ్డు, బరాహనగర్, ఫోన్: 58-3002 ● బ్రాంచి ఆఫీసు: ఫ్రేజర్ రోడ్, పాట్నా, బీహార్, ఫోన్: 26072

విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరపున ఎడిటర్, ప్రింటర్, అండ్ పబ్లిషర్ కొత్తగడ్డి రాజగోపాలరావు. ప్రధాన సంపాదకులు: పీటుకూరు నిలరామమూర్తి. ముద్రణ: స్వతంత్ర ఆర్ట్ ప్రింటర్స్, విజయవాడ-4